

ఆక్రమణకు గురవుతున్న చెవుల వాని కుంట

- ఎమ్మెల్యే ఆదేశించినా పాతని హద్దు రాళ్లు
- తూము ఏర్పాటుచేసిన ప్రయోజనం శూన్యం
- వర్షం నీరు, పొలాల నీరే ఆధారం
- రిజర్వాయర్ గా మార్చాలని డిమాండ్

నవతెలంగాణ
నల్లగొండ
ఆదివారం మార్చి 16, 2025 www.navatelangana.com

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని ఓగోడు గ్రామంలో చెవుల వాని కుంట ఉంది. ఈ గ్రామానికి ఆ కుంటే ఆధారం. ఈ కుంట 552 సర్వే నెంబర్ లో 23 ఎకరాల ఏడు గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ కుంటకు వర్షపు నీరు, పొలాల నీరే ఆధారం. వర్షాకాలంలో మాత్రమే ఈ కుంట నీటితో కళకళలాడుతుంది. వేసవికాలంలో కుంట ఎండిపోతుంది. 2006 సంవత్సరంలో ఎస్ఎల్బీసీ కాలువ నుండి ఒగోడు గ్రామానికి చెందిన రైతులు విరాళాలు సేకరించి 135 కిలోమీటర్ వద్ద ఉన్న చెక్ డ్యామ్ వద్ద తూము ఏర్పాటు చేసుకున్నారు. ఆ తూము నుండి చెవుల వాని కుంటకు నీరు వచ్చేందుకు కాలువ ఏర్పాటు చేశారు. కానీ కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉంటేనే కుంటలోకి నీరు వచ్చే పరిస్థితి ఉంది. అంతేకాకుండా పై భాగంలో ఉన్న గ్రామాల రైతులు కాలువకు అడ్డుకట్టలు వేయడం వల్ల కుంటలోకి అరకొరగా నీరు వస్తున్న పరిస్థితి ఉంది. దీంతో వేసవిలో ఏనాడూ నీరున్న పరిస్థితి లేదు.

> భూగర్భ జలాలు పెరగాలంటే నీరే ఆధారం. గ్రామాలలో చెరువులు, కుంటలు ఉన్న నీరు లేక ఎండిన పరిస్థితి ఉంది. మండలంలో ఎస్ఎల్బిసి కాలువ ప్రవహిస్తున్న గ్రామాలలో సాగు, తాగునీటికి ఇక్కట్లు తప్పడం లేదు. గ్రామాలలోని చెరువుల కింది భాగంలో కాలువ ప్రవహించడం వల్ల ప్రయోజనం లేకుండా పోతుంది. అలాంటి వాటిలో చెవులవానికుంట పరిస్థితి పై నవ తెలంగాణ కథనం.

కుంట విస్తీర్ణం తగ్గుతుంది

చెవుల వాని కుంట విస్తీర్ణం 23 ఎకరాల పైచిలుకు ఉంది. కానీ నానాటికి కుంట విస్తీర్ణం తగ్గుతుంది. చుట్టుపక్కల ఉన్న రైతులు ఆక్రమణలు చేస్తున్నారని ఫిర్యాదులు ఉన్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. 2024 జులై 2 న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మండలంలో ఉన్న చెరువులకు హద్దులు ఏర్పాటు చేసి ఆ హద్దు చుట్టూ జెసిబి తో పక్కపక్కనే రెండు మూడు భాగాలుగా తవ్వి తాటి, ఈత మొక్కలు నాటాలని ఆదేశించారు. మొక్కలు నాటడం వల్ల చెరువులు ఆక్రమణకు గురికావని సభలో పేర్కొన్నారు. 8 నెలలు గడుస్తున్నా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు.

చెవులవాని కుంటను రిజర్వాయర్ గా మార్చండి

వేసవి వస్తే ఎండిపోయే చెవుల వాని కుంటను రిజర్వాయర్ గా మార్చడం వల్ల పరిసర గ్రామాల లో భూగర్భ జలాలు పెరుగుతాయి. మూసీ ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ఏర్పాటు చేసి అవసరమైన సమయంలో కుంటను నీటితో నింపినట్లైతే మండలంలోని ఒగోడు, నడిగూడెం,వల్లభాపురం గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి సాగు, తాగునీటికి ఇబ్బందులు ఉండవు. సుమారు 200 ఎకరాల సాగు వరకు లబ్ధి చేకూరుతుంది.

హద్దులను ఏర్పాటు చేయండి

రాచకొండ వెంకట్ గౌడ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



గ్రామంలోని చెవుల వాని కుంటకు హద్దులను ఏర్పాటు చేయాలి. 23 ఎకరాల పైచిలుకున్న కుంట విస్తీర్ణం రోజురోజుకు తగ్గుతుంది. అధికారులు స్పందించి ఖచ్చితమైన హద్దు రాళ్ళను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా మండలంలోని అన్ని చెరువులు, కుంటలకు కూడా హద్దురాలు ఏర్పాటు చేయాలి. చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి.

కఠిన చర్యలు తీసుకుంటాం:

ఇరిగేషన్ ఏఈ బి. పాండు నాయక్

చెరువు భూములను ఎవరైనా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన, సాగుచేసిన ఇరిగేషన్ యాక్ట్ 1357 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నకిరేకల్ పట్టణంలోని అన్ని చెరువులు, కుంటలకు హద్దు రాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్థిక సమస్యల వల్ల గ్రామాలలోని చెరువులు, కుంటలకు హద్దు రాళ్లను ఏర్పాటు చేయలేదు. త్వరలో హద్దు రాళ్ళను ఏర్పాటు చేస్తాం.

ఇందిరమ్మ ఇండ్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లాకు పంపిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని శనివారం తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు, గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, పట్టణ ప్రాంత ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత గృహ నిర్మాణ శాఖ అధికారులపై ఉందని అన్నారు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు గోదాం వద్ద నిరంతరం భద్రత

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు . ప్రతినెల ఈవీఎం గోదాం తనిఖీలో భాగంగా శనివారం ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. వారి సమక్షంలోనే ఈవీఎం గోదాం సీల్ తెరిపించి లోపల భద్రపరిచిన ఈవీఎంలను తనిఖీ చేశారు. ఎప్పటిలాగే భద్రత నిరంతరం ఉండాలని అధికారులను ఆదేశించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆస్తి పన్ను చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేస్తాం

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



నవతెలంగాణ- మిర్యాలగూడ

ఆస్తిపన్ను చెల్లించని వారిపై విద్యుత్, నీటిసరఫరా నిలిపి వేసి చట్టపర చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మొండి బకాయి దారుల ఆస్తులు కూడ జప్తు చేస్తామని ఆయన అన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు 100 మంది ఆస్తి పన్ను మొండి బకాయి దారులు రెడ్ జోన్ లో ఉన్నారని వారు తక్షణమే. చెల్లించకుంటే కఠిన చర్యలు జప్తులు, నల్లా కనెక్షన్ కట్, విద్యుత్ సరఫరా కట్ తప్పదని ఆయన అన్నారు. ఎవరికీ ఎలాంటి మినహాయింపులు, సిఫార్సులు అంగీకరించకుండా పన్నుల వసూలు ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని కమీషనర్ ను ఆదేశించారు. ఎలాంటి కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఏఐ -ఏఎక్ ఎల్ ల్యాబ్‌లను ప్రారంభించిన డీఈఓ



నవతెలంగాణ హాలియా

కృత్రిమ మేధ సహాయంతో బోధించేందుకు శనివారం ఏఐ-ఏఎక్స్ఎల్ ల్యాబ్‌ను అనుముల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లి లో డీఈఓ భిక్షపతి ప్రారంభించారు. టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలని ఇందుకోసం పాయింట్ టీచర్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సెక్టోరల్ అధికారులు శ్రీ ఆర్ . రామచంద్రయ్య , శ్రీ కె . రవీందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ.దాస వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జె. నిర్మల, ఓ. సరిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నష్టపరిహారమివ్వాలని కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ -క్లాక్ టవర్

జిల్లావ్యాప్తంగా పంట ఎండిపోయిన వరి,మిర్చి రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ సీపీఐ (ఎం) నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల మునుగోడు, దేవరకొండ, మిర్యాలగూడ, నకిరేకల్, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రైతుల సాగుచేసిన వరి,మిర్చి పంటల కు నీరందక ఎండిపోయాయన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు ఆర్థిక నష్టాలకు గురయ్యారన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులచే గ్రామాల్లో సర్వే చేయించి ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ. 35 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం, సీపీఐ(ఎం) నాయకులు వీరెల్లి వెంకటేశ్వర్లు, అయితరాజ నరసింహ, పాల్వాయి రాంరెడ్డి,సాగర్ల మల్లేష్, చిన్నపరెడ్డి ఉన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

- సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్



నవతెలంగాణ -నకిరేకల్

ప్రతి ఒక్కరికి వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరమని సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని తాటికల్ గ్రామంలో మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. ప్రతినిత్యం వినియోగదారులు ఎన్నో విధాలుగా మోసపోతున్నారని, ఆ మోసాలను పసికట్టగలిగితే అందుకు తగిన నష్టపరిహారాన్ని పొందవచ్చన్నారు. ఆర్టీసీ బస్సు లో డోర్ కి ఉన్న మేకు తగిలి చీర చిరిగితే ఆర్టీసీ సంస్థ నుండి నష్టపరిహారం పొందడం జరిగిందని వినియోగదారులకు వివరించారు. హాస్పిటల్స్ సేవలు, ఎలక్ట్రానిక్ వస్తువులు గడువు లోపల చెడిపోతే పరిహారం పొందవచ్చన్నారు. అనంతరం బాల్యవివాహాలు, సీనియర్ సిటిజన్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, మోటర్ డ్రైవింగ్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రకాష్ రావు, కొండ యాదగిరి, నర్సింగు విజయ్ కుమార్, చౌగోని నాగరాజు, మంగ సైదులు, వెంకన్న, సుజాత, గ్రామ కార్యదర్శి రవీంద్ర చారి, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

కరాటే లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో శనివారం కరాటే లో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ మాట్లాడుతూ పిల్లలు తమ లో ఆత్మ విశ్వాసాన్ని నింపడానికి, ఎటువంటి ఉప ద్రవాన్ని అయినా దైర్యం తో ఎదుర్కొని, తమను తాము రక్షించుకోవడానికి మార్షల్ ఆర్ట్ లో శిక్షణా ఎంతో ఉపయోగం అని చెప్పారు. ప్రదర్శన అనంతరం ప్రిన్సిపాల్ మంచి ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రశంసా పత్రాలు, బెల్టు ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ పి. ఈ. టి.లు శివశంకర్, నీలం రమేష్ పాల్గొన్నారు.

ఇండ్లు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వండి

- డిప్యూటీ సీఎం భట్టి, సిఎండి లకు బాధితులు వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇండ్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే బీఎల్ ఆర్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సిఎండి లను కలిసి కోరారు.దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపురతండా, మోదుగులకుంట గ్రామాలలోని ఆర్ అండ్ ఆర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఉద్యోగా నియామకాల తేదీని ఖరారు చేసి ప్రతీ ఒక్క బాధితుడికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

విజయ్‌కు బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు



నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ 2024 ఆగస్టు 15న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త చిత్రాలకు గాను (బెస్ట్ న్యూస్ పిక్చర్) అవార్డ్స్ ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ కి అవార్డు దక్కింది ఈనెల సోమవారం 17న హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. గతంలోనూ పలు ఉత్తమ అవార్డులు అందుకొని అందరి ప్రశంసలు పొందారు. ముచ్చర్ల విజయ్ మాట్లాడుతూ ఈ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజ సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా ఉత్తమ చిత్రాలు తనకు గుర్తింపుని తెచ్చాయని ఈ అవార్డ్ రావడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

ఆస్తిపన్ను బకాయిదారులపై మున్సిపల్ అధికారుల దాడులు

- 15 షాపులు, రిలయన్స్ పెట్రోల్ బంకు సీజ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. మొండి బకాయిదారులైన రిలయన్స్ పెట్రోల్ బంకు, దుకాణాలను శనివారం మునిసిపల్ అధికారులు, సిబ్బంది సీలు వేశారు. హనుమాన్ పేటలోని రిలయన్స్ పెట్రోల్ బంకు యాజమాన్యం రూ. 1.10,5000లు బకాయి ఉన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ రెడ్ జోన్ లో 100 దుకాణ, పెట్రోల్ బంకు యజమానులకు రెడ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సీలు వేసిన ఎస్బిఐ కాంప్లెక్స్ లోని 15 షాపులు, బంకుల యజమానులు ఈ నెల 31లోగా రూ.13,23,550లు బకాయిలు ఉండగా కఠిన చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. సోమవారం లోగా 100 షాపుల యజమానులు ఆస్తిపన్ను చెల్లించకుండా ఉంటే సీలు వేస్తామని హెచ్చరించారు.

ఇండ్ల స్థలాల భూమిని అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవ తెలంగాణ -మర్రిగూడ

ప్రభుత్వం 2009 సంవత్సరంలో ఇండ్ల స్థలాల కోసం 3 ఎకరాల భూమిని సేకరించ్చిందని వెంటనే అర్హులైన పేదలకు పంపిణి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శనివారం మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామం లో పేదలతో కల్సి పరిశీలించడం జరిగింది. అనంతరం మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం సేకరించిన ఇండ్ల స్థలాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని అనారులు ఆక్రమించుకొని అమ్ముకునే పరిస్థితి ఉందని తెలిపారు. ఎర్రగండ్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 724 లో 9 ఎకరాల భూమి సేకరించి అది నిరూపియోగంగా ఉందని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 24, 25 ,26 తేదీలలో తహసీల్దార్ కార్యాలయం జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కోరారు, అనంతరం 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగే ధర్నాను మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు రామలింగాచారి దామెర లక్ష్మి ఏరుకొండ రాఘవేంద్ర మందడి యాదగిరి రెడ్డి గిరి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



క్లాక్‌టవర్ : 11 వ వార్డు అర్బన్ కాలనీలో మురికి కాలువలు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు కోరారు. శనివారం 11వ వార్డు అర్బన్ కాలనీ ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో నిర్మిస్తున్న మురికి కాలువలు ఆటంకపరుస్తున్నా వారిపై చర్య తీసుకొని యథావిధిగా మురికి కాలువల నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమార్లు మురికి కాలువలు నిర్మించాలని ప్రభుత్వానికి కోరగా ప్రస్తుతం మంజూరు చేసి పనులు నడుస్తున్న సమయంలో కంకణాల రవీందర్ రెడ్డి అనే రైతు నిర్మించొద్దని ఆటంకపరుస్తున్నారని అన్నారు. మురికి కాలువలు పూర్తయితే మురికి నీరు పొలంలోకి వస్తుందని ఆవేదనతో అడ్డుపడుతున్న రైతు సమస్యను సానుకూలంగా పరిష్కరించి మురికి కాలువలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీ డ్రెయినేజీ వాటర్ అంతా చివర్లో పొలాల్లోకి వెళ్లకుండా చివరిదాకా డ్రైనేజీ నిర్మాణం చేసి రైతుల, కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, అర్బన్ కాలనీ ముత్యాలమ్మ గుడి ప్రాంత ప్రజలు ఎస్ కే రఫీ, ఇడిగోటి జగన్, పొదిలి వెంకన్న, బోయపల్లి శంకర్ ,గౌరిటీ ,ప్రవీన్, రహీం, నరసింహ, ముత్యాలు, హసీనా ,జావిద్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు



చిట్యాల : వరి పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇచ్చి,ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శనివారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పొలాలు పరిశీలించి, రైతులను కలిసి మాట్లాడారు.భూగర్భ జలాలు అడుగంటి పెట్టిన పెట్టుబడి వెళ్ళే పరిస్థితి లేక రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొలం ఎండని రైతు లేడని, కరువు జిల్లాలో ఉక్కిరిబిక్కిరి చేయడమే కాకుండా వేసవి లో తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడుతున్నందన సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కోనేటి రాములు, రైతు సంఘం మండల నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హన్మయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్వర్లు,దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, జయమ్మ,గోపమ్మ చంద్రయ్య, శంకరయ్య, నర్సింహా, యాదగిరి, మెట్టు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : మండలంలోని ఇనుపాముల గ్రామం నుండి మోదుగు కుంట మీదుగా నకిరేకల్ వరకు బీటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. శనివారము కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న వెంకులు మాట్లాడుతూ ఇనుపాముల గ్రామం నుంచి మోదుగుల కుంట మీదుగా నకిరేకల్ వరకు ఉన్నటువంటి లింకు రోడ్డు 2004 ఆగస్టులో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసినారు అని చెప్పారు.ఆ కాలంలోనే బీటీ రోడ్డు మంజూరై మెటల్ మాత్రమే వేసి వదిలేశారని ,ఇంతవరకు బిటి రోడ్డు నిర్మాణం జరగలేదని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే



ఇనుపాముల గ్రామం ప్రజలతో పాటు బండ పాలెం కొండకింది గూడెం చెరుకుపల్లి చందుపట్ల ఇంకా ఇతర గ్రామాల నుంచి తుంగతుర్తి నుంచి నకిరేకల్ కు వచ్చే ప్రజలు నేషనల్ హైవే కి వెళ్లకుండానే నేరుగా నగరికల్ కు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్తుమరయ్య నాయకులు పుణ్యమూర్తి లింగయ్య మన్యం దుర్గ బట్టు సత్తయ్య భగవంతు రెడ్డి కందికంటి నాగరాజు కృష్ణ పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ పట్టణ పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెం నుండి చందంపల్లి స్టేజి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పేర్కొన్నారు శనివారం మండలంలోని చందంపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరు బాట



యాత్రలో భాగంగా ఇంటింటికి తిరిగి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు చందంపల్లి గ్రామం నకిరేకల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం నుండి గొల్లగూడెం, అడవి బొల్లారం, మాణిక్యాల గూడెం గ్రామాల నుండి నిత్యం పాల వ్యాపారస్తులు, నిమ్మ ఆటోలు, భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోసం నకిరేకల్ పట్టణానికి వెళుతుంటారని సర్వే బృందానికి వివరించారు. గ్రామ సమీపంలో జాతీయ రహదారి పైన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో రాత్రి వేళల్లో ప్రయాణం చేయాలంటే ప్రమాదాలతో పరిహాసమాడినట్లేనని బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు పాలడుగు పరమేష్, పార్టీ సీనియర్ నాయకుడు గాధగోని అంజయ్య, మాజీ సర్పంచి యార లింగయ్య, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య పాల్గొన్నారు..

క్రమశిక్షణ విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

- కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ వంచ నర్సిరెడ్డి



నవ తెలంగాణ- నకిరేకల్

క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ వంచే నర్సిరెడ్డి సూచించారు. నకిరేకల్ పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్ లో వార్షిక క్రీడా సాంస్కృతిక ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను విద్యార్థులు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వంచ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహకం గురువులతో పాటు తల్లిదండ్రులు అందిస్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. వివిధ క్రీడలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. శ్వేత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎస్ఆర్ (సత్యం) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామాగ్రి ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్మ రాజు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి కళ్యాణం



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్ల కళ్యాణం వైభవంగా జరిగింది. సాంప్రదాయ బద్ధంగా ఎదుర్కోలు నిర్వహించిన అనంతరం బొడ్రాయి సమీపంలోని కళ్యాణ మండపంలో స్వామి వారి కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం హెూమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణం, రాత్రి హెూమం, నిత్య పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రఘువరన్ ఆచార్యులు, యాగ్నీకులు మరింగంటి వరదాచార్యులు, ధరూరి రాఘవాచార్యులు, చింతాడ రామానుజాచార్యులు, ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల హరిప్రసాద్, కమిటీ- చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి, వైస్ చైర్మన్ మంగపండ్ల మల్లికార్జున్, కందగట్ల రాంబాబు, కుమ్మరికుంట్ల జానయ్య, అంకం భిక్షం పాల్గొన్నారు.

టాక్స్ వసూలు ఈ నెల చివరి కల్లా చేయాలి

- జిల్లా ఆదనపు కలెక్టర్ పి రాంబాబు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

టాక్స్ వసూలు ఈ నెల చివర కల్లా చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు.శనివారం ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలతో,కలెక్టరేట్ సమావేశమందిరం నుండి వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టాక్స్ వసూలు ఈనెల 20వ తేదీ లోపల 90 శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్ ఆర్ ఎస్- 2020 కి సంబంధించిన లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఫీజు చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని పొందాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఎంపీవోలు షెడ్యూల్ ప్రకారం ఇన్స్పెక్షన్ చేయాలని ప్రజలకు కలెక్టర్ కోరారు ఈ విభక్తి వీడియో కాన్ఫరెన్స్లో డిపిఓ యాదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్,గేమింగ్‌కి అలవాటుపడి...

యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

- జిల్లా ఎస్పీ కె నరసింహ



నవతెలంగాణ-సూర్యాపేట

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చు కుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించినా కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ కె నరసింహ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందన్నారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని తెలిపారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారని వివరించారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవనీ, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందనీ పేర్కొన్నారు.యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయనీ వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారి అప్పుల పాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని, వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడినా ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుందనీ పేర్కొన్నారు. ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ నరసింహ సూచించారు.

నేడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు జరిగే కాంగ్రెస్ బహిరంగ సభను కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌తో కలిసి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ,బీసీ కుల గణనలను చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండింటిని విజయవంతంగా అమలు చేసిందని అందుకే కృతజ్ఞతాపూర్వకంగా ఏర్పాటు చేసిన ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు.ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందున్నదని అన్నారు. బీసీలకు అన్యాయం జరగకుండా బీసీ కులగణను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ బీసీ పక్షపాతిగా వ్యవహరించిందని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని రంగాల్లో న్యాయం చేకూరిందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని సుమారు 1400 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.నేడు జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,మాజీ మంత్రి వర్యులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి,భువనగిరి నలగొండ పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి రఘువీర్ రెడ్డి లు, చీఫ్ విప్ అవిలయ్య యాదవ్, లతోపాటు ఎస్సీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సభను దిగ్విజయం చేయడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం సభ ప్రాంగణాన్ని డిఎస్పి రవి కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ సుంకరి జనార్ధన్ పట్టణ అధ్యక్షులు రాంబాబు వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీ ఎన్.రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

సామాజిక న్యాయ సాధకులు మాజీ ఎంపీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కామ్రేడ్ బీఎన్.రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, పూలే ఆధ్యాయ వేదిక కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతో పాటు నాగారం మండలం ప్రగతి నగర్ లో జరిగిన బి.ఎస్.రెడ్డి జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల తో పాటు అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం కావాలని పోరాటం చేసిన యోధుడని వారన్నారు. శ్రీరామ్ సాగర్ జలాల కోసం పరితపించి ఆనాడు ఎన్నో ఉద్యమాలు చేసి ఈ ప్రాంతానికి గోదావరి జలాలను రప్పించిన ఘనత మాజీ ఎంపీ బి.ఎస్.రెడ్డి కే దక్కిందని వారన్నారు. నాడు నిజాం నిరంకుశ పాలకులకు వ్యతి రేకంగా పోరాటం చేసి ఈ ప్రాంతానికి విముక్తి కలిపించారని అన్నారు. ఇంకా ఎన్నో పోరాటాలు చేసిన ఘనత వారికే దక్కిందని అన్నారు. ఆయన ఆశయ సాదన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా బి.ఎన్.రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, కందుకూరి శ్రీను, సీపీఐ(ఎం) నాయకులు కడెం లింగయ్య, యాదవ సంఘం నాయకులు బేతు లింగయ్య సీపీఐ మండల కార్యదర్శి ఎండి ఫయాజ్, సిపిఐ నాయకులు తిప్పరాల సోమయ్య, నిహారిక పాల్గొన్నారు.

మౌలిక సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

మున్సిపాలిటీలోని ఆరో వార్డులో నెలకొన్న మౌలిక సమస్యలను, వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని 6వ వార్డులో సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల నివాసాల సమీపంలో గల మంచినీటి బోరు అనేక సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవిలో నీటికొరత రాకుండా అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పంగ వెంకటి,సీపీఐ(ఎం) నాయకులు గణపారపు శ్రీను, ఇంటి తిరపయ్య, కాలింగ్ మిన్నమ్మ, సాయమ్మ, శీలం నాగమణి, సీతయ్య, పిట్టల బతుకమ్మ భాషబోయిన అనసూయ, తురక విజయబాబు, రమణ, సైదమ్మ, మామిడి పున్నమ్మ, దాసపోయిన కిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

మునగాల: ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. పోరు బాట కార్యక్రమంలో భాగంగా కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, వికలాంగుల, వితంతు వృద్ధాప్య పింఛన్లు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రామాలలో డ్రైనేజీ సమస్యలతో సత మతమౌతున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో రైతు భరోసా,ఐదు వందల బోనస్, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు,రేఖ లింగయ్య, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ రావులపెంట వెంకన్న బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

చింతలపాలెం: అర్హులైన పేదల అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మేళ్లచెర్వు మండల కార్యదర్శి వట్టేపు సైదులు అన్నారు. మండలం పరిధిలోని కందిబండ గ్రామంలో సిపిఎం పోరుబాట సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇంటింటి సర్వే చేశారని, పేదలకు ఇంటి పట్టాలు, మంచినీటి సౌకర్యం, రోడ్లు, కరెంటు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మేరుగా ఆనందు, బాణావతి బాలాజీనాయక్, రమేష్, చారి, వెంకటరమణ, పద్మ, సుశీల, మరియమ్మ పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా అందరికీ వర్తింపజేయాలి

కోదాడటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేద వ్యవసాయ కార్మికులకు తన ఎన్నికల వాగ్దానంలో వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని అమలు జరపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధిహామీ కూలీల దగ్గర సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సరైన వేతనం రావట్లేదని జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ తన ఎన్నికల్లో వ్యవసాయ కూలీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ ని అమలు చేయలేదని విమర్శించారు. యుద్ధప్రాతిపదికన ఉపాధిపనులను ప్రారంభించి అందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం మార్చి 26న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండలకమిటీ సభ్యులు ఎస్కె.లతీఫ్‌బాబు, మల్లెల వెంకన్న, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, శాఖ కార్యదర్శి అనంతుల కృష్ణయ్య బీరవెల్లి సీతారాంరెడ్డి, వీరబాబు, శాంతమ్మ పద్మ, కమలమ్మ, మల్లమ్మ గురవమ్మ వెంకటమ్మ రమణ, లక్ష్మీ వ్యవసాయ కూలీలు, ఉపాధి మేట్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకమందు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలని, స్వంతస్థలం ఉన్న అర్హులైన వారికి ఇండ్లు కట్టుకునేందుకు రూ. ఐదులక్షలు ఇస్తామని నేటికీ ఏఒక్కరికి ఇవ్వలేదని అనేక వార్డులలో ఇండ్ల సమస్య తీవ్రంగా ఉందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా 12 వ వార్డులో సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమందికి స్థలాలు ఉన్న ఇందిరమ్మ ఇండ్లు రాలేదన్నారు. ప్రభుత్వం ఇస్తాన్న ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. .అనుములగూడెంలో 30 మంది లబ్దిదారులు పురాతన నివాసాలలో కాలం వెళ్లబుచ్చుతున్నారని, వారంతా ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇండ్లు కట్టుకునేందుకు నిధులు విడుదలచేయాన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మకొమ్ము యోన,చిన్నం వీరమల్లు, నకినబోయిన శంభయ్య, పాశం వెంకటనారాయణ,రేపాకుల వీరస్వామి, పాశం వీరబాబు, శీలం వెంకన్న, నకినబోయిన శంకర్, కుక్కడపు వెంకన్న, కుక్కడపు గోవిందు, సాముల గోవిందమ్మ పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు, కన్నీళ్లు పట్టించుకునే నాథుడే లేడు

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రజలకు అందుబాటు లేకుండా ఉన్నాయన్నారు.రైతాంగం పండించిన పత్తి, మిర్చికి కనీసం మద్దతు ధర లేదని, చేతివృత్తులు దెబ్బతింటున్నాయని తెలిపారు.కొత్త పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మికునికి సంవత్సరానికి రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ భరోసా పథకం ప్రకటనకే పరిమితమైందన్నారు. ఈనెల 19 నుం డి అన్ని గ్రామ సచివాలయం ముందు ఈ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య ,మండల కమిటీ సభ్యులు బి శ్రీనివాస్, ఎస్ వీరరాఘవులు,యల్లావుల నారాయణ, భూతం నాగరాజు ,పాలేలి జంగయ్య, ఆవుల సైదులు, జుట్టుకొండ వెంకటయ్య, కొండ లక్ష్మీ నరసయ్య, పాలెల్లి సూరయ్య, భక్తుల నరేష్, గిట్టుకొండ రవి, భక్తులు నరసింహారావు, నరసమ్మ పాల్గొన్నారు.

కటారి నరసింహ మృతి పార్టీకి తీరని నష్టం



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రం సుందరయ్య కాలనీలోని సీపీఐ(ఎం) మండల శాఖ కార్యదర్శి కటారి నరసిహా ఆదివారం జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందడం సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పేర్కొన్నారు. కటారి నరసింహ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కటారి నరసింహ యువజన సంఘంలో డివిజన్ కమిటీ సభ్యుడిగా ఉండి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల మీద ముందుండి పోరాడినారని తిరుమలగిరి సుందరయ్య కాలనీ ఇండ్ల పోరాటంలోనూ ఇండ్లకు పట్టాలు సాధించడానికి సాగిన పోరాటంలో అగ్ర బాగాన ఉండి ప్రజల్ని కదిలించారని అన్నారు. నరసింహ శాఖ కార్యదర్శిగా పార్టీ ప్రతిష్టత కోసం ఎనలేని కృషి చేసినారని, వారి మృతి సీపీఐ(ఎం)కి సుందరయ్య కాలనీ వాసులకు తీవ్ర నష్టమని తెలిపారు. నరసింహాకు జోహార్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడియం లింగయ్య, లక్ష్మి యాకయ్య, సోమన్న, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరిలో అగ్గి తెగులు, సుడిదోమ నివారణకు సస్యరక్షణ చేపట్టాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-చివ్వెంల

వరి పంటలో అగ్గితెగులు, సుడిదోమ, కంపునల్లి తెగుళ్లను గుర్తించామని వాటికి సస్య రక్షణ చర్యలు చేపట్టి రైతులు నివారించి పంటను కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గాయంవారి గూడెం రెవిన్యూ పరిధిలో పంటలు పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. గత వారం రోజుల నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి, చలి పెరగడం వల్ల అగ్గి తెగులు వృద్ధి ఎక్కువ అయిందన్నారు. గుర్తించిన వెంటనే నివారణకి యూరియా వేయటం ఆపేయాలని, పొలంలో గట్ల మీద ఉన్న కలుపు మొత్తాన్ని తీసేయాలని సూచించారు. చివరగా ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు, ఐసోప్రోథాయిలిన్ 1.5 ఎమ్ ల్, కాసుగామైసిన్ 2.5, ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ ం టేబ్యు కొనజోల్ 0.8 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని పేర్కొన్నారు. సుడిదోమ నివారణకు డైనోట్ ఫ్యూరాన్ 0.4 గ్రాములు, బ్యూప్రో పెజిన్ 1.6 ఎం ఎల్, పైమెట్రోజెయిన్ 0.6 గ్రాములు, ఫ్లోనికామైడ్ 0.4 గ్రాములు దుబ్బుల మొదల్లు తడిచేలాగా పిచికారి చేయాలని తెలిపారు. కంపునల్లి నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5, మలాథియాన్ 2 నీటికి కలిపి కంకులు, దుబ్బులు మొత్తం తడిచేలాగా పిచికారి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు , వ్యవసాయ విస్తరణ అధికారి బి. శైలజ , రైతులు బానోత్ సోమాని, హేమ, వెంకన్న, జామ్లా పాల్గొన్నారు.

త్యాగాల వారధి....నిస్వార్థ జీవి బీ.యన్.రెడ్డి

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు,భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం,భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన త్యాగాల వారధి...నిస్వార్థ జీవి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని తుంగతుర్తి మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శనివారం బి ఎస్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పోరాటాలకు నిలువెత్తు రూపం, భూస్వాముల ఆగడాలని, రజాకార్ల ఆకృత్యాల్ని నిలువరించేందుకు స్వయంగా తుపాకీ చేతబట్టి పేదల పక్షాన నిలిచిన దీరుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట దళానికి తొలి తరం గెరిల్లా సేనాని దున్నేవాడిదే భూమి అంటూ నినదించి, వందల ఎకరాల తన భూమిని ప్రజలకు పంచిన త్యాగశీలి, సమరశీల పోరాటాలు రచించడంలో ఉద్దండుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి. నరసింహారెడ్డి యొక్క త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజయమ్మ సింహాద్రి, కృష్ణ ,సైదులు బి.ఎన్ యొక్క అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ హరి కిషోర్ శర్మ



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఆత్మకూర్ ఎస్ మండల నూతన తహసిల్దారుగా మేడిపల్లి హరి కిషోర్ శర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ హైదారాబాద్ నుండి బదిలీ పై ఆత్మకూరు ఎస్‌కి వచ్చారు.

ఈనెల 18 ఉపాధి హామీ ప్రజా వేదిక

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులకు గాను ఈనెల 18 ఉపాయాన్ని ప్రజా వేదిక కార్యక్రమాలు మండల పరిషత్ కార్యాలయం నిర్వహించనున్నట్లు ఏపీవో ఈశ్వర్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.1ఏప్రిల్ 2023. నుండి 31మార్చి 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులు పై మార్చి 3 నుండి 17 వరకు అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. జరిగిన పనులు తనిఖీ సిబ్బంది ఈనెల 18 జరుగు ప్రజా వేదికలో తుది నివేదిక వెల్లడించనున్నట్లు తెలిపారు.

కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని మట్టపల్లిలో గల శాలివాహన (కుమ్మరి) నిత్య అన్నదాన సత్రంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని శనివారం కోదాడ అడిషనల్ పీపీ సిలువేరు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరి కులస్తులు ఆడ బిడ్డగా పుట్టి కులపేరును ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందే విధంగా సంస్కృతంలో వున్న రామాయణాన్ని సరళమైన తెలుగులోకి అనువదించి చరిత్ర పుటల్లో నిలిచిన కవయిత్రి మొల్లమాంభ అన్నారు. అనంతరం విగ్రహ దాత దూగుంట్ల భిక్షపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్రకమిటీ చైర్మెన్ గొట్టం సంజీవరావు, శ్రీను కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు ఆత్మకూర్ ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపులె బాలుర పాఠశాల లో సైబర్ నేరాలపై న, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందం తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి కె. నరసింహ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు , ఓటీపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దనీ మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని అన్నారు. వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని తెలియజేశారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. షీ టీం ఏఎస్ఐ సాలయ్య మాట్లాడుతూ ఆడపిల్లలు మహిళల రక్షణ కొరకు నిరంతరం షీ టీమ్స్ పనిచేస్తున్నాయి. ఆకతాయిల వేధింపు ఆటలు సాగవనీ, ఎవరైనా ఆడపిల్లలను ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా షీ టీమ్స్ (8712686056)కి ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. అనంతరం పోలీసు కళ బృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ షేక్ బిల్ కుష్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వీరా రెడ్డి, కానిస్టేబుల్ పవన్‌కుమార్, మధు, మధుసూదన్‌రెడ్డి, అంతయ్య కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారీ, గురులింగం,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు

- సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ జిల్లా లీగల్ సెల్



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలుగా ఉన్నాయంటూ జగదీష్ రెడ్డి మాట్లాడితే దళిత స్పీకర్‌ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అని జిల్లా బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు మండిపడ్డారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదెండ్లు క్యాబినెట్ మంత్రిగా ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనలో ఎవరికీ ఎలాంటి భంగం కలగకుండా జగదీష్‌రెడ్డి వ్యవహరించారని గుర్తుచేశారు. స్పీకర్ కుటుంబానికి పెద్ద అని అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలనడాన్ని తప్పుపడుతూ కుట్రపూరితంగా బడ్జెట్ సమావేశాల వరకు సస్పెన్షన్ విధించడం తగదన్నారు. జగదీష్‌రెడ్డి దళిత వ్యతిరేకి అని దళిత సంఘాలను ఉసిగొలిపి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని మండిపడ్డారు. అసెంబ్లీలో జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరును యావత్ తెలంగాణ వీక్షించిందని లైవ్ వీడియోలు కూడా ఉన్నాయని తెలిపారు. జగదీష్ రెడ్డి తప్పు మాట్లాడలేదనే విషయం యావత్ తెలంగాణ ప్రజానీకం అంటున్నారన్నారు. వెంటనే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ను ఎత్తివేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించడంతో పాటు న్యాయపరంగా పోరాడుతామన్నారు.

ఎండిపోయిన వరిచేలకు ఎకరానికి రూ. 30 వేల నష్ట పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-మోతే

నష్టపోయిన వరి పంటలకు ప్రభుత్వం ఎకరానికి 30 వేల రూపాయల నష్టపోయారని చెల్లించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు శనివారం మండల పరిధిలోని బిక్యతండ గ్రామంలో ఎండిపోయిన పంటలు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు నష్ట పరిహారం చెల్లించానన్నారు ఎస్సారెస్పీ కాలువ రాకపోవటంతో వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు రైతులు ఆరుగారము శ్రమించి అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడులు పెట్టారన్నారు పంటలు ఎండిపోవడంతో మానసిక వేదనకు గురవుతున్నారు అన్నారు ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి లేనియెడల రైతులను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య బానోతుల లచ్చిరాం గ్రామ కార్యదర్శి వెంకన్న జై స్వరాజ్యం బి రమేష్ బి వెంకన్న పాపా హేమల పాల్గొన్నారు.

విద్యార్థులకు మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలి

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-బీబీనగర్



విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను, సలహాలు అందించాలని కలెక్టర్ హనుమంతరావు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని జమిలాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సపోర్ట్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించినారు. ఈమేరకు సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు, సలహాలు సూచించారు. రాకేష్ అనే విద్యార్థిని మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా విద్యార్థి మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం అరెగూడెం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునగాల దామోదర్ రెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందారు.శనివారం చౌటుప్పల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచులు జాల మల్లేష్‌యాదవ్, మునగాల ప్రభాకర్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి గోపనబోయిన మహేశ్‌యాదవ్,జిల్లెల మాసిరెడ్డి, పిల్లలమర్రిమధుసూదన్,కొంతం వెంకట్‌రెడ్డి, బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



చేనేత పరిశ్రమ రక్షణకు రాష్ట్రబడ్జెట్‌లో రూ.2వేల కో ట్లు కేటాయించాలి

● చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటనర్సు

నవతెలంగాణ-భువనగిరి

చేనేత పరిశ్రమ పరిరక్షణ , కార్మికుల ఉపాధి, పథకాల అమలుకు, రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 2000 కోట్లు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులు ఉపాధిలేక, సంక్షేమ పథకాలు అమలుకాక, ఆర్థిక ఇబ్బందులతో పూట గడవని పరిస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులందరికి ఉపాధికల్పిస్తామని చెప్పి అధికారంలోకొచ్చాక విస్మరించిందన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయలలో సిబ్బందికి కావాల్సిన బట్టలను చేనేత కార్మికుల ద్వారా ఉత్పత్తి చేయించి మెరుగైన ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు గాలికి వదలివేయడంతో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.లబ్ధిదారులను తగ్గించే కుట్రచేస్తుందని విమర్శించ్చారు. హామీలు అమలు చేయకుండా ప్రకటనలతో కార్మికులను మభ్యపెట్టడం సరికాదన్నారు.

పంటనష్టపోయిన రైతాంగానికి రూ.50వేల పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-మోటకొండూరు

సాగు నీరు లేక ఎండిపోయిన వరి పంటతో ఆర్థికంగా నష్టపోయి కన్నీటి పర్యంతమైన రైతులు.పట్టించుకోని ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని ఇక్కుర్తిలో ఎండిపోయిన వరిచేళ్లను ఆ సంఘం జిల్లా కార్యవర్గం ప్రతినిధి బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఎకరాలలో వరిసాగు చేసిన రైతులు,సాగు నీరు అందక చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండిపోతుంటే,పెట్టిన పెట్టుబడులు మొత్తం నేలపాలవుతుంటే దిక్కుతోచని రైతులు తట్టుకోలేక కన్నీటి పర్యంతం అవుతున్నారన్నారు.అయినా సీఎం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య,జిల్లా సహాయ కార్యదర్శి పున్నపురెడ్డి రాఘవరెడ్డి, పీవైఎల్ జిల్లా ప్రధానకార్యదర్శి సాదుల శ్రీకాంత్,నాయకులు చిరబోయిన కొమురయ్య, బడికే ఉపేందర్, వంగాల నర్సింహారెడ్డి, వంగాల మధుసూదన్‌రెడ్డి,ఊరడి రామచంద్రు,ఆకులకృష్ణ, రావి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ 94వ వర్ధంతిసభలు, కాగడాల ప్రదర్శనలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

భగత్‌సింగ్ 94వ వర్ధంతి సభలు,కాగడాల ప్రదర్శన విజయవంతం చేయాలని ,ప్రగతిశీల యోజన సంఘం, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజడి కుమార్ కోరారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పీవైఎల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజగురు,సుఖదేవుల 94వ వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా గ్రామ ,గ్రామాన వాడ, వాడల జరపాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు దడిగే కృష్ణ, ఆకులకృష్ణ,పోతగల నరసింహ పాల్గొన్నారు.



వడపర్తిలో బోరు వేయించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో నీటి కొరతను తీర్చేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బోరు వేయించారు.ఈ కార్యక్రమంలో వడపర్తి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటికృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎర్ర మహేష్, షేక్. షనూరుబాబా, మెడబోయిన నర సింహ, రాజా, శేఖర్, షేక్ జహంగీర్, మహేష్ పాల్గొన్నారు.



గొల్ల కురుమల సంక్షేమం,గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం నిధులు కేటాయించాలి

● జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ అమలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్‌చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో గొర్రెల పంపిణీ కోసం తగినన్ని నిధులు కేటాయించి సొసైటీ సభ్యులు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ అమలు చేయాలి.గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం 2017లో ప్రారంభించిన గొర్ల పంపిణీ పథకంలో సగం మంది గొల్ల కురుమలకు మాత్రమే గొర్లు పంపిణీ చేసిందన్నారు. మిగతా సగం మందికి గొర్ల పంపిణీ చేస్తామని ఎనభై వేల మంది లబ్ధిదారుల చేత ?43,750 రూపాయల చొప్పున ?385 కోట్ల రూపాయలు డీడీల పేరుతో ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ కూడా గొర్లు పంపిణీ చేయకుండా డీడీలు వాపసు ఇచ్చి గొల్ల కురుమలందరినీ మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ఎన్నికల ముందు గొర్ల పంపిణీ కోసం 2 లక్షల రూపాయలు గొల్ల కురుమల అకౌంట్‌లో వేస్తానని చెప్పి కట్టిన డీడీలను వాపలు చేసి గొర్ల మోసం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ప్రస్తుత బడ్జెట్లో గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి కోసం తగినన్ని నిధులు కేటాయించి గొల్ల కురుమల కుటుంబాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గొర్రెల బీమా పథకం ప్రవేశపెట్టాలని చనిపోయిన గొర్రె, మేకలకు పదివేల రూపాయల నష్టపరిహారం,వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, 50ఏండ్లు నిండిన గొల్ల కురుమలకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలి.సొసైటీలకు స్వంత భవనం,గొర్ల మేత కోసం ప్రతి గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వభూమి ఇవ్వాలని కోరారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

హైదరాబాద్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్యామల రమేష్(34) రోజువారి కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. కూలి పని చేసేందుకు తిమ్మాపురం నుంచి తన బైక్‌పై వస్తుండగా హైదరాబాద్ 2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి తిమ్మాపురం ఎక్స్‌రోడ్డు వద్ద బైకును వెనక బస్సు ఢీకొట్టడంతో రమేష్ బైక్‌పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, కూతురు, భార్య ఉన్నారు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఐ(ఎం పోరుబాటలో వెలుగులోకి ప్రజాసమస్యలు

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా చేపట్టిన సీపీఐ(ఎం) పోరుబాటలో అనేక ప్రజాసమస్యలు వెలుగులోకి వస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.యాదగిరిగుట్ట పట్టణకేంద్రంలో శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశం అనంతరం సీపీఐ(ఎం) పోరుబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పరిపాలించిన బీఆర్ఎస్, ప్రస్తుతం పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రజాసమస్యలను మర్చిపోయి పదవుల కోసం పాకులాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి ఒకటి రెండు హామీలు తప్ప మిగతా హామీలను విస్మరించినట్టే కనిపిస్తుందని తెలిపారు.ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయని, ఇంకా గ్రామాలలో అనేకమంది అర్హులు పెన్షన్ కోసం, ఇందిరమ్మ ఇల్లు కోసం, రేషన్ కార్డు కోసం అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న కనీసం ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటనలు లేవని వారు అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే సీపీఐ(ఎం) పోరుబాటలో ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లే విధంగా ఈనెల 27 28 29 తేదీలలో తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల ముట్టడి, ఏప్రిల్ రెండవ వారంలో 48 గంటల కలెక్టరేట్ మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, పెద్దకందుకూరు మాజీ సర్పంచ్ భీమగానిరాములు, మాధవి, మండల కమిటీ సభ్యులు కాలే స్వామిలింగం ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డ్‌ను తరలించాలి

నవతెలంగాణ-బీబీనగర్

మండల కేంద్రంలోని లెప్రసీ కాలనీ,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే అక్కడి నుండి తరలించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా లెప్రసీ కాలనీ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి మాట్లాడారు. ఇండ్లకు అనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల లెప్రసీ కాలనీ ప్రజలు దుర్వాసనతో అనారోగ్యాల పాలవుతున్నారన్నారు.రానున్న కాలంలో నిర్మాణమై ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వచ్చే ప్రజలకు కూడా తీవ్రమైన అసౌకర్యం కలుగుతుందని హెచ్చరించారు.డంపింగ్‌యార్డును తరలించి ఈస్ట్ సిటీలోని సర్వే నెంబర్ 42లో గల 16 ఎకరా లను ప్రభుత్వంలోకిగాని, పెద్దకంచెల్లోకి కానీ మార్చాలని సూచించారు.ఈ విషయంపై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సతీష్, నాయకులు హరికృష్ణ,శ్రావణ్‌కుమార్, మామిడి లక్ష్మణ్, కత్తెర చంద్రకళ,మహేష్,సీతమ్మ అంజలి, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండలో...



చౌటుప్పల్‌లో..

మోటకొండూరు : పేరుకే డంపింగ్ యార్డ్ గ్రామంలో ప్రజల ఇండ్ల వద్ద సేకరించిన చెత్తాచెదారంను అందులో పోసి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్‌ను కొనసాగించాలని సీపీఐ(ఎం) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,మండలకార్యదర్శి కొల్లూరు అంజనేయులు డిమాండ్ చేశారు. మండలపరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఆ పార్టీగ్రామ శాఖ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న శ్మశానవాటికను, చెత్తాచెదారం వేయకుండా వాడకుండా ఖాళీగా ఉన్న డంపింగ్ యార్డ్‌ను సీపీఐఎం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇబ్బందులు జరగకుండా నూతన వైకుంఠదామాలు, శ్మశానవాటికలను ఏర్పాటు చేశారన్నారు. ఆరేగూడెం గ్రామంలో నిర్మించిన శ్మశానవాటిక పనులు నత్తనడకగా అసంపూర్తిగా ఉన్నాయన్నారు.వాటిని వెంటనే పూర్తి చేసి ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.వైకుంఠధామం కమాన్‌ను నిర్మించకుండా అడ్డుపడుతున్న ప్రైవేటు వ్యక్తులపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామంలో డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు.పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు.పంటలు ఎండిపోయిన రైతులకు ఎకారానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి రమేశ్, మండల కమిటీ సభ్యులు కొల్లూరు సుధాకర్, మాజీ వార్డుసభ్యులు కొల్లూరి వరప్రసాద్‌మాలతి,కేవీపీఎస్ మండల అధ్యక్షుడు కొల్లూరు నగేష్ ,కొల్లూరు శ్రీహరి, కొల్లూరు నాగరాజు, కొల్లూరు ప్రవీణ్, నాగరాజు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూరులో..

వలిగొండ రూరల్:మండల పరిధిలోని తుర్కపల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గసభ్యులు మెరుగు వెంకటేశం, గ్రామ శాఖ కార్యదర్శి పలుసంస్వామి, సహాయకార్యదర్శి తుమ్మల నరసింహారెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు రాధారపుమల్లేశం, సల్లఐలయ్య, పలుసం మచ్చగిరి, వట్టిపల్లి రాజు, సల్లరాజయ్య పలుసంచంద్రమౌళి, యాస శంకర్‌రెడ్డి, పావిరాల యాదయ ఉన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నప్పుడు రోడ్ల మరమ్మతులు పట్టించుకునేవారు లేరని సీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్ విమర్శించారు.రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజలకు రవాణా సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలో రేవనపల్లిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపును సందర్శించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచంపల్లి మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి రేవనపల్లి వద్ద మూలమలుపు ఉండి ఇరువైపులా చాలా ప్రమాదకరమైన గుంతలు ఉండడంతో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాలపాలయ్యారన్నారు.కనీసం సంబంధిత అధికారులు ఎప్పుడు కూడా రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేపట్టిన దాఖలాల్లేవన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి,అశోక్, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ, అనసూయ, అలి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

మున్సిపల్ సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాటను జయప్రదం చేయాలని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బత్తుల దాసు అధ్యక్షతన ఆ పార్టీ మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపాలిటీలోని అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్లస్థలాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాల సమస్యలపై అధ్యయనం చేయనున్నట్టు పేర్కొన్నారు. సమస్యల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారడం వల్ల ఇంటి పన్ను మాత్రం పదింతలు పెరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యలు మాత్రం ఎక్కడికక్కడ దర్శమిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నాయకులు బండారు నర్సింహా, పర్నె ధర్మారెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, చీకూరి ఈదయ్య, జంగయ్య, మొగుదాల రాములు, బొడ్డు అంజిరెడ్డి, బొమ్మకంటి కృష్ణ, ఎమ్‌డి.జానీ పాల్గొన్నారు.



బీబీనగర్‌లో..

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీశ్‌రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ధర్నా , నిరసన ర్యాలీ ,దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాల్లో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



భువనగిరిలో..

ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తెలంగాణ ప్రజలపక్షాన ప్రజాగొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ఆయన్ను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అన్నారు.స్పీకర్ పట్ల సీనియర్ శాసనసభ్యుడైన జగదీశ్‌రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదన్నారు.సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరఫున వివరణ కానీ, సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్‌రెడ్డి వివరణ కానీ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుందనారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, పట్టణ, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,నీల ఓంప్రకాష్,అడ్వకేట్ సామ రాజేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,చిందాం మల్లికార్జున్, ఇట్టబోయిన గోపాల్,తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్, అందే శంకర్, బాబులు, అంజాద్,కటిక జంగయ్య, నక్కల చిరంజీవి యాదవ్,వీరేశ్ యాదవ్,సురేష్ యాదవ్,తడురి భిక్షపతి,రత్నపురం పద్మ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి రఘునందన్,బర్రె రమేష్, ఏనబోయిన జహంగీర్, పెంట నితీష్ ,బురుగు లక్ష్మ రెడ్డి,సాబర్కర్ వెంకటేశ్, సిల్వర్‌మధు, పల్లపాటి రవికుమార్,కుశంగల జంగయ్య,శ్రీశైలం,శగంటి నరసింహ, రహీమ్, నిలగొండశివ, మోత్కుపల్లి అజయ్,హెరేకర్ నాగరాజు, ఇస్మాయిల్,దర్గాయి గణేష్,అమీర్, హరికిషన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వాళ్లపూ విజయ్, దండబోయిన బాలరాజు, దోసపాటి హరీష్, ఇర్ఫాన్,మోతే మనోహర్, నాగారం నరేష్, వెంకటేష్,ఆనంద్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని రిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు.సీఎం చిత్రపటాన్ని చించి కాల్చివేశారు.జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ,తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వియాదయ్య గౌడ్,డీసీసీబీ మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్‌రెడ్డి,జిల్లా నాయకులు జక్కిడి ధన్వంత్‌రెడ్డి, శివరాత్రి విద్య సాగర్,నలపరాజు రమేష్,మాజీ సర్పంచులు మైల యాదవరెడ్డి, కట్టెల భిక్షపతి,మన్నె చిత్రసేనారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం,లారీభిక్షం, తిరుమలేశ్,వీరమాళ్ల జంగయ్య, గంగాదేవి సత్తయ్య,వడ్డేపల్లి గాలయ్య, శ్రీనివాస్,రాసల వెంకటేష్,యువజన నాయకులు రాచకొండగిరి,జక్కిడి యాదిరెడ్డి, బోయశ్రీరాములు, పగిల్లశ్రీకాంత్, గుమ్మాలప్రవీణ్,నోములసుకుమార్, మహేందర్,చిలివెరు శంకర్,సిరిపంగి గలయ్య,ఎల్లయ్య,పక్కీర్ పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

బీబీనగర్: మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోచంపల్లి కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, నాయకులు గాదె కవిత నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ ,మంచాల రవికుమార్, మండల ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గోరుకంటి బాలచందర్, పిట్టల అశోక్,జక్కి నగేష్, పురుషోత్తంరెడ్డి, అంజయ్యగౌడ్,కొంతం లింగయ్యగౌడ్, చీర ఐలయ్య, సోమారం శంకర్, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను బీఆర్ఎస్‌నాయకులు దహనం చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి,మండల అధ్యక్షులు పార్తి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు.జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కందాల భూపాల్‌రెడ్డి,రావుల శేఖర్‌రెడ్డి, సార బాలయ్య, గుణగంటి మల్లేశం, చిట్యాల్ శ్రీనివాస్,చేరాల నర్సింహ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివప్రసాద్‌యాదవ్, నియోజకవర్గ మాజీ ప్రధానకార్యదర్శి చినపాక రమేష్, సీనియర్‌నాయకులు ఆవులసత్తయ్య, మహేందర్‌రెడ్డి, చింటూ, భగవంతం,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని, మోసాలకు గురి కాకుండా ఉండాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ పిలుపునిచ్చారు.శనివారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం-2025"అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఎంఆర్ పి. రేటు కంటే ఎక్కువ చెల్లించరాదన్నారు. వస్తువు తయారు చేసిన తేదీ, పనిచేసే తేదీ, బ్యాచ్ నెంబర్ చూసుకొని కొనుగోలు చేయాలన్నారు.వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దానికి సంబంధించిన బిల్లును అడిగి తీసుకోవాలని ఆయన కోరారు.'1986, మరియు 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలపై' ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం వినియోగ దారులను చైతన్యపరిచే వినియోగదారుల హక్కుల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సమావేశంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్‌రెడ్డి, పాఠశాలఇన్‌చార్జి హెచ్‌ఎం జి.చంద్ర శేఖర్‌రెడ్డి, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి బోగ గణేష్, ఉపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



వీరవెల్లికి గోదావరి జల్లాలు అందించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోనీ వీరవెల్లి పెద్దచెరువుకు బస్వాపూర్ గోదావరి జలాలు అందించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని వీరవెల్లి మత్స్యశాఖ అధ్యక్షులు సోకం రాజశేఖర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు, యాత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

తండాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

● సీఐ చరమందరాజు

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని మంచ్యాతండాలో మాలోత్ బాలూనాయక్ సొంత ఖర్చులతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ చరమందరాజు అన్నారు.శనివారం సీసీ కెమెరాలు ప్రారంభించి మాట్లాడారు.సీసీ కెమెరాల ద్వారా తండాల్లో దొంగతనాలు,అమ్మాయిల కిడ్నాప్‌లు,అన్యాయాలను అరికట్టొచ్చన్నారు.ప్రజలు సంతోషంగా ఉండాలని ఎలాంటి గొడవలు, పంచాయితీలు లేకుండా చూడాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ బాబు,ధరావత్ కోటియా,భూక్యారాయసల్,రూపవత్ కిషన్,సపవత్, శక్రియా,మాలోతుచంద్రు, మలోత్‌నాగేశ్వరరావు, మాలోతుగోప,భూక్యాసుమన్,మాలోతు రాజా,రూపవత్ శ్రీను,సపావత్ మోహన్ తదిరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జాతర

నవతెలంగాణ-చింతలపాలెం



మండలంలోని దొండపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జాతర జరుగుతుందని ఆలయ ధర్మకర్త గున్నం విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతరకు ఎస్సై అంతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి వచ్చి ఎద్దుల పందాలను, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.అనంతరం మాట్లాడుతూ రైతులు సంతోషంగా ఏర్పాటుచేసుకునే వృషభరాజుల బండలాగుడు క్రీడలను ప్రారంభించారు. కృష్ణపట్టెలో మనకు ఈ ఎద్దుల పందాలు సంప్రదాయంగా ఉంటుందన్నారు. జంతుప్రేమికులు, పశువుల ప్రేమికుల రైతులు ఈ క్రీడలలో పాల్గొంటారన్నారు.తిరునాళ్లను మంచిగా నిర్వహించిన కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు మృతి చెందిన ..

ఉపాధి కూలీలు లింగమ్మకు, నర్సమ్మకు రూ.25 లక్షల పరిహారం చెల్లించాలి

● వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన రామన్నపేటకు చెందిన శ్యామల లింగమ్మ, రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వడదెబ్బతో చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వందలాది మంది వ్యవసాయ కూలీలు, పేదలు నూతన ఆర్థిక విధానాల ఫలితంగా వ్యవసాయంలో వచ్చిన మార్పుల ఫలితంగా రోజురోజుకు వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోయాయన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు.ఆనాడు అనేక పోరాటాల ఫలితంగా ఎలాంటి చదువు లేని, శిక్షణ లేని గ్రామీణ పేదల కోసం ఈ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.గత పదేండ్ల నుండి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంలో కొత్త కొత్త నిబంధనలు తెచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు.రోజుకు రూ.200 నుంచి రూ. 300 కూలీ చేసే కూలీలను రెండు సార్లు ఫొటో దింపి ఆన్లైన్లో పంపిస్తేనే డబ్బులు ఇస్తామని జీవో తేవడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. చట్టం వచ్చినప్పుడు కార్మికులందరికీ తాగడానికి మంచి నీళ్ల, నీడ కోసం టెంట్, పని ప్రదేశంలో గాయపడితే ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు, చేసిన పనికి రోజు ఎంత కూలీ వస్తుందో తెలియడానికి స్లే సిప్పు ఇచ్చేవారని తెలిపారు. మోడీ ప్రభుత్వం వాటన్నింటికీ మంగళం పాడి కూలీలను ఇబ్బందుల పాలు చేస్తుందనివిమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, కటికల రామచంద్రం, జిల్లా నాయకులు కొండ అశోక్, వి.రాంబాబు పాల్గొన్నారు.



ఆత్మీయ భరోసా అందరికీ వర్తింపజేయాలి

● కోరిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలి

● వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-క్లాక్ టవర్

ఉపాధి హామీతో నిమిత్తం లేకుండ పనిచేసే ప్రతీ కూలీకి ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని, ఉపాధిహామీ కోరిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో ఉపాధి కూలీలను పని ప్రదేశంలో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించవలసి ఉండగా కేంద్ర ప్రభుత్వం 80 కోట్ల బడ్జెట్ కేటాయించడం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు . ఉపాధిహామీ అనేక పోరాటాల ఫలితంగా వచ్చినదని రాబోయే రోజులలో గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరకక ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంటదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 రోజులు పని కల్పించి 600 రూపాయల కూలి ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ తదితర ఉద్యోగులకు వేతనాలు పెంచాలని రాష్ట్ర, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధి కూలీల కమిటీ 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులు ఏర్పుల వరమ్మ కార్యదర్శిగా మేడిపల్లి జ్యోతి ఉపాధ్యక్షులు, సహకార్యదర్శులుగా కాసర్ల బిక్షం ఏర్పుల వినోద గండమల్ల సునంద అమరవాజు అంజయ్య పోలే దేవేంద్ర పోలే నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ కాసర్ల రాజేశ్వరి మామిడి వెంకన్న గుండాల సైదులు లజ్యోతి పోలే ఇందిరమ్మ మైలపాక పార్వతమ్మ కాసర్ల ధనమ్మ తదితరులు ఉన్నారు.



కక్కిరేణిలో సీపీఐ(ఎం) ప్రజాచైతన్య పాదయాత్ర పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) పార్టీ ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్, గ్రామ సమస్యలతో కూడిన కరపత్రాన్ని గ్రామంలోని ఎర్రగడ్డ సెంటర్‌లో ఉపాధి కూలీలతో కలిసి గ్రామ సీపీఐ(ఎం) నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల ప్రజా చైతన్య పాదయాత్ర బృందం సభ్యులు వేముల సైదులు మాట్లాడారు. కక్కిరేణి గ్రామంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. నలదిక్కుల రోడ్లు ఉన్న బీటీ రోడ్లు లేవని, బస్సు రావాలన్నా రోడ్డు బాలేదని కారణాలు వెతుకుతూ బస్సు రావడం లేదన్నారు.4 అంగన్వాడీకేంద్రాలకు, మహిళా సంఘం, పోస్టాఫీస్‌కు స్థలం, భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.రూ.1.90కోట్లతో నిర్మించిన బ్రిడ్జి ఏడేండ్లవుతున్నా ఇప్పటివరకు కూడా ప్రారంభించలేదన్నారు.గంగాదేవిగుడి వద్ద బ్రిడ్జికి అదనపు ఖానా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.కక్కిరేణి, రంగమ్మగూడెం మధ్య ఈదులగుపై కల్వర్టు కోసంగూనలు వేసి వదిలేశారన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ మెట్లు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలపై అర్జీ పెట్టే విధంగా గ్రామపంచాయతీ ముందు ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటుకు కృషి చేయాలని స్పెషల్ అధికారులను కోరారు. ఈనెల 23 నుండి 28 వరకు 24 గ్రామాలు 132 కిలోమీటర్లు ఆరు రోజులపాటు నిర్వహించే సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల మహిళలు, కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి, ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, చింతలనరేందర్, నడిగోటిశ్రీను, ఉపాధి కూలీలు యాదమ్మ, ధనమ్మ, రేణుక, జయమ్మ, పద్మ, నిర్మల, మంగమ్మ, కేతమ్మ, అండాలు, భార్గవి, రాధ, మంజుల, అంజమ్మ, మల్లమ్మ, పోచమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

● ఎస్పీ నర్సింహ

నవతెలంగాణ-మునగాల



విద్యార్థులు ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు రాయాలని ఎస్పీ నర్సింహ సూచించారు.శనివారం మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.అక్రమాలకు తావులేకుండా చూడాలన్నారు.అవకతవకలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలేదని కఠినచర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అన్నిపరీక్షాకేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేస్తామన్నారు.కేంద్రాల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా వుండరాదన్నారు. మాస్‌కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవన్నారు.అంతకుముందు జిల్లా ఎస్పీకి పాఠశాల విద్యార్థులు స్వాగతం పలికారు.అనంతరం స్టేషన్‌లో రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్పీ వెంట మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, వెంకటరత్నం,సిబ్బంది శివ కోటేశ్వరరావు రాంబాబు,జ్యోతి పాల్గొన్నారు.

మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

అక్రమంగా ఆటోలో తరలిస్తున్న మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని నందిపాడ్ గ్రామంలో చోటు చేసుకుంది.



రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 14న రాత్రి 8గంటల సమయంలో నందిపాడ్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిడుగురాళ్లకు చెందిన కట్టా శ్రీనివాస్ అనే వ్యక్తి మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్ తండా వైపు గల గ్రామాల్లో రేషన్‌కార్డు దారుల వద్ద నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తన ఆటోలో సుమారు 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని ఆటోను, నిందితుడు కట్టా శ్రీనివాస్ అనే వ్యక్తిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

తోలు ఉత్పత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామంలో నిరుపేద దళితులు గత 40 ఏళ్లుగా తోలు ఊనకం ఉత్పత్తి మీదనే ఆధారపడిన 40 కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాంపల్లి మండలం చిట్టెంపహాడ్ గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ పోరు బాటలో భాగంగా తోలు ఊనకం దారుల కుటుంబాలను కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి తోలును సేకరించినా ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి సరుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడి చెక్క కొరత తీవ్రంగా ఉందని కనీసం నీటి వసతి లేదని సొంత భవనం కూడా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తమ ముందు గోడు వెళ్ళబోసుకోవడము జరిగిందన్నారు.తంగేడు చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనము నిర్మించినప్పటికీ శిధిలావస్థకు చేరిందని ప్రభుత్వము నిధులు కేటాయించి 20 లక్షలతో భవనం నిర్మాణం చేయించాలని కోరారు. ఈనెల 24, 25 తేదీల్లో తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, రాఘవాచారి, పెరుమాండ్ల కృష్ణ, బుషిపాక సాయిలు, బుషిపాక ముత్తయ్య, బుషిపాక ప్రసాద్, బుషిపాక శ్రీను, రాములు, యాదయ్య, లక్ష్మయ్య, బజారు, పెద్దయ్య నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌లో..

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు ఆధ్వర్యంలో నకిరేకల్ మెయిన్ సెంటర్ లో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, మండల ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్, నాయకులు పేర్ల కృష్ణకాంత్, సామ శ్రీనివాసరెడ్డి, టీ ప్రభాకర్ రావు, రాచకొండ వెంకన్న, దైద పరమేశం, గోనె నరసింహారావు, రావిరాల మల్లయ్య, గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌కు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా శనివారం నాగార్జున్‌సాగర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు తాజా మాజీ కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సభావత్ చంద్రమౌళి నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్ ,మక్బుద్ జిలాని, సల్లోజు శేఖర్, ఆచారి నకిరేకంటి ,సైదులు సత్యనారాయణ ,సతీష్ ,అంజయ్య ,పిట్ట సైదులు ,దావీదు, పి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని ధర్నా

నవతెలంగాణ-చిట్యాల



పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామ పంచాయతీ ముందు శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం రైతుల నుండి భూమి కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పట్టాలు పంపిణీ చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఇప్పటి వరకు కృష్ణా వాటర్ ప్రత్యేకంగా ప్రజలకు ఇచ్చింది లేదని అన్నారు.కరెంట్ లోహెూల్టేజీ సమస్య తీవ్రంగా ఉన్నందున నాయకుల గ్రూప్ తగాదాల వల్ల, మంజూరు అయిన కరెంట్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నిలిచిపోయాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, శిరసు హన్మంతు , నాయకులు వీరమళ్ళ వెంకటేశ్వర్లు,దేశపాక ఐలయ్య,రుద్రారపు పార్వతమ్మ జయమ్మ, చంద్రయ్య శంకరయ్య,లోడె యాదగిరి, నర్సింహా పాల్గొన్నారు.

సరస్వతిలో పై డే ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ పై డే దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థులకు ఉపన్యాసపోటీలు నిర్వహించారు.పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహార మారుపాకనర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోండి

● సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెలరాజయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్



రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని, డబ్బు, మద్యం, కుల బలానికి లోనుకాకుండా ప్రజలే స్వచ్ఛందంగా వాటన్నింటిని అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.శనివారం మండలపరిధిలోని వర్కట్‌పల్లి గ్రామానికి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానికఎన్నికలు- ఓటరు చైతన్యంపై నిర్వహిస్తున్న కళాయాత్ర చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు.విచ్చలవిడి డబ్బులు, మద్యం పంపిణీ చేసి ప్రజాప్రతినిధులుగా గెలిచేందుకు అనేకమంది ముందుకు వస్తున్నారని, వారందరి పట్ల అప్రమత్తంగా ఉంటూ, నిరంతరం ప్రజల్లో ఉండే ప్రజా నాయకులను ఎన్నుకొని ప్రజ్ఞాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ధన,కులరాజకీయాలను ఎదురించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షం ఒకరినొకరు తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారన్నారు. గ్రామాల్లో స్థానికఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజాప్రతినిధులు లేక నిధులు రాక గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే వారికి ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు.మార్చి నెలలోనే విపరీతమైన ఎండల తీవ్రత పెరిగి భూగర్భజలాలు అడుగంటుతూ తాగు,సాగునీరు దొరకని పరిస్థితులు గ్రామాల్లో ఏర్పడుతున్నాయని వెంటనే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాకశివ, ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు మెట్టు రవీందర్‌రెడ్డి, చేగూరి నరసింహ,రొండి మల్లేశం, చేకూరిరాములు,రొండి రాములు, ప్రజానాట్యమండలి కళాకారులు శ్రీ కృష్ణ, భూపతి రాములు, సంపత్, నర్సమ్మ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న జియోట్యాగింగ్ దరఖాస్తులను పరిశీలించాలి

● చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి లక్ష్మీనర్సయ్య

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2000 మంది దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికులకు జియో ట్యాగింగ్ నెంబర్లు వేయడానికి పరిశీలించి అర్హులైన నేత కార్మికులందరికీ జియోట్యాగింగ్ నెంబర్లు వేసి నూతన పొదుపు పథకం త్వరగా అందించేటట్లు చర్యలు తీసుకోవాలని సహాయ సంచాలకులు చేనేత జౌళిశాఖ ఏడీని చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి అధికారి డీఓగా పనిచేస్తున్న శ్రీనివాస్ పదోన్నతి పొంది ఇదే కార్యాలయంలో సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ ఏడీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అభినందించారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ నేతన్న భరోసా నేతన్న బీమా రుణమాఫీ పథకాలను త్వరగా అర్హులైన వారందరికీ అందే విధంగా పనిచేసి చేనేత కార్మికుల మన్ననలు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి పద్మశాలి సేవా సంఘం గౌరవాధ్యక్షులు బడుగు నరసింహ అధ్యక్షులు అమృతం ఆంజనేయులు, కార్మికులు కూరపాటిఅంజయ్య, బడుగు శంకర్, ఎలగందుల ప్రభాకర్, గుజ్జ సత్యనారాయణ, కొండయాదగిరి, పుట్టపర్తినిలక్ష్మణ్, రేగోటభిక్షపతి పాల్గొన్నారు.





మహిళా ఉద్యోగులకు సత్కారం

నవతెలంగాణ-మోటకొండూరు

సృష్టిలో స్త్రీ శక్తి ఉన్నతమైనదని ప్రకృతికి మరోపేరు స్త్రీ అని అమ్మను పూజించి ,ఆలీని ప్రేమించి ,కూతురుని దీవించి , ముఖ్యంగా స్త్రీని గౌరవించాలని ప్రముఖ కవి చేయూత ఫౌండేషన్ చెర్మన్ పుడమి రత్న అవార్డు గ్రహీత వాకిటి రామ్‌రెడ్డి పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పులిగిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారిణి, సంధ్య సెక్రెటరీ సైదులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్, కంది శశిధర్‌రెడ్డి ఫౌండేషన్,పాలేర్ల నరసింహ్మా సౌజన్యంతో ముప్పైమూడు మహిళా ఉద్యోగులకు నారిశక్తి పురస్కారంతో మెమెంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి సంధ్య మాట్లాడుతూ మా సేవలను గుర్తించి స్వచ్ఛంద సంస్థలు గ్రామంలోని వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని ఇంత గొప్పగా సన్మానించడం ఆనందం కలిగిందన్నారు. స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు వాకిటి రాంరెడ్డి, చంద్రకళ, వెంకట్‌రాంరెడ్డి,పాలేర్ల నరసింహలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జక్క వెంకట్‌రెడ్డి కొమ్మిడి లక్ష్మారెడ్డి,మాజీ ఎం పీటీసీ బండారి ఎల్లయ్య, కారోబార్ పైళ్ళ గణపతిరెడ్డి,పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, హైమవతి,పల్లెదవాఖాన ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడీసిబ్బంది, ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ మాలతి, మల్లారెడ్డి,దొడ్డి భిక్షపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 16, 2025 | www.navatelangana.com

రోడ్ల అభివృద్ధి పట్టదా..!

- హామీలను అమలు చేయని ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

రోడ్లే గ్రామాల అభివృద్ధికి మూలం.గ్రామాల మధ్య ప్రజా సంబంధాలు,రవాణా వ్యవస్థను మెరుగుపరిచేవి అంతర్గత రోడ్లు.ఇట్లాంటి అంతర్గత రోడ్లను అభివృద్ధి పరచాల్సిన పాలకులు కొన్ని ఏళ్ల తరబడిగా పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని గొల్లగూడెం కు వెళ్ళే మట్టి రోడ్డు వర్ష వర్షాకాలంలో బురద పొలాన్ని తలపిస్తుంది.పోర్లగడ్డ తండా నుంచి గరకతండకు వెళ్లే ప్రజలు నీళ్లలో నానుతూ వెళ్ళాక తప్పని పరిస్థితి. అనేక గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లు కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు పడి వేసవిలో దుమ్మును రేపుతున్నాయి.అంతర్గత రోడ్లను బాగు చేయాలని అనేకసార్లు ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే,ఎంపీల, అధికారులను వేడుకున్నారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా అంతర్గత రోడ్ల పరిస్థితి దాపురించిందని ప్రజలు విమర్శిస్తున్నారు. 2018 మార్చి 23 న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వేలు ఆర్ అండ్ బి అడ్డరోడ్డు నుంచి గొల్లగూడెం వరకు,అల్లం దేవి చెరువు నుంచి నాగం వారి గూడెం,శేరుగూడెం మీదుగా ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించాలని పాదయాత్ర నిర్వహించారు.తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు గుజ్జ నుంచి ఏపూరి,చలిమెడ రోడ్లను మరమ్మత్తు చేయాలని ఆ పార్టీ గ్రామ శాఖ నాయకులు ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. పట్టించుకోవాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నాడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

మండలంలో అద్వానంగా ఉన్న అంతర్గత రోడ్లు

గుజ్జ గ్రామం నుండి ఏపూరి వరకు,గుజ్జ గ్రామం నుండి చలిమెడ వరకు, గ్రామం నుండి లింగ వారిగూడెం వరకు, గుజ్జ జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు నుండి కోతులారం వరకు అధ్వానంగా ఉన్నాయి. గొల్లగూడెం నుంచి ఆరెగూడెం వరకు, అల్లందేవి చెరువు నుంచి నాగంవారిగూడెం, శేరిగూడ మీదగా సర్వేలు అడ్డరోడ్డు వరకు, సేరిగూడెం నుండి మహ్మదాబాద్ వరకు, సేరిగూడెం నుండి గోగులోని భావి మీదగా కొత్తగూడెం అడ్డ రోడ్డు వరకు, సేరిగూడెం నుండి దేశీయ తండా వరకు ,ఆంజనేయ స్వామి గుడి నుండి పాత కంకణాలగూడెం వరకు అధ్వానంగా ఉన్నాయి. చిమిర్యాల నుండి కోతులాపురం వరకు, చిమిర్యాల సురకంటిగూడెం నుంచి నారాయణపురం కంఠమహేశ్వర గుడి వరకు, సేరిగూడెం నుండి మహ్మదాబాద్ వరకు,సేరిగూడెం నుండి గోగులోని భావి మీదగా కొత్తగూడెం అడ్డా రోడ్డు వరకు, కొత్తగూడెం నుండి కురుమ కొత్తగూడెం వరకు, సేరిగూడెం నుండి దేశీయ తండా వరకు, ఆంజనేయ స్వామి గుడి నుండి పాత కంకణాలగూడెం వరకు ,-సర్వేల గ్రామం నుంచి ఎర్రగుంట,గోగుల్ లోని బాయి,చిట్టిన్నబాయి గ్రామాల మీదగా కొత్తగూడె అడ్డరోడ్ వరకు , జనగాం అడ్డ రోడ్డు నుంచి పుర్లకుంట వరకు అధ్వానంగా ఉన్నాయి. జనగాం నుంచి వచ్చా తండా వరకు , ఐదు దోనాల తండా నుంచి కడీలబాయి తండా వరకు, ఐదు దోనల తండా నుంచి పీసీ తండా రోడ్డు వరకు వాయిల్లపల్లి నుంచి గట్టుపల్ వరకు , వాయిల్లపల్లి నుంచి గొల్లగూడెం వరకు, పొర్లగడ్డ తండా నుంచి గరకతండ వరకు , పొర్లగడ్డ తండా నుంచి బోడగుట్టతండా వరకు , చిల్లాపురం నుంచి కొర్ర తండా వరకు , మహమ్మదాబాద్ నుంచి దుబ్బల్ల గూడెం వరకు , పుట్టపాక నుంచి వెల్మకన్నె వరకు ఉన్న మెటల్ మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మించాల్సి ఉంది.

లింకు రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మించాలి
సీపీఐ(ఎం) నాయకులు దోనూరు నర్సిరెడ్డి



ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న గొల్లగూడెం, నాగంవారిగూడెం,శేరిగూడెం మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మించాలి.2018 లోని మా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించాము.ఎన్నికల ముందు నాయకులు హామీలు ఇవ్వడం గెలిచాక మర్చిపోవడం సాధారణమైంది.గొల్లగూడెం గ్రామ ప్రజలు వర్షాకాలంలో బురద రోడ్డుతో ఇబ్బంది పడుతున్నారు.బీటీ రోడ్లుగా నిర్మించాలి.

శిలాఫలకాలు వేసి ఏండ్లు గడుస్తున్నాయి
పీఏసిఎస్ చైర్మెన్ దొడ యాదిరెడ్డి గుజ్జ



గుజ్జ నుంచి ఏపూర్,చల్మెడ రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మిస్తామని శిలాఫలకాలు వేసి ఏండ్ల గడుస్తున్నాయి.నిర్మాణం మాత్రం పూర్తి చేయడం లేదు.పెద్ద పెద్ద గుంతలు పడ్డ ఈ రోడ్లపై ప్రయాణించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు.గుజ్జ మీదగా నల్లగొండ,హైదరాబాదుకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులు గ్రామపంచాయతీ వరకు రాకపోవడంతో వృద్ధులు,విద్యార్థులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ వరకు వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఆర్టీసీ బస్సు నడపాలి
శ్రీనివాసచారి
సీపీఐ(ఎం) నాయకులు



మండల కేంద్రం నుంచి శేరిగూడెం,చిమిర్యాల మీదగా చౌటుప్పల్ వరకు నడిపిన ఆర్టీసీ బస్సును తిరిగి నడిపించాలి.బస్సు నడపకపోవడం వల్ల వృద్ధులు,విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అంతర్గత రోడ్లను పెట రోడ్లుగా నిర్మించాలి.నిర్మించే వరకు పోరాడుతాం.

రోడ్లు నిర్మించి బస్సులు నడిపించాలి
డీవైఎఫ్ఐ నాయకులు ఉప్పలపల్లి



బాలకృష్ణ) ఆయా గ్రామాల మధ్య ఇబ్బందికరంగా ఉన్న లింకు రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మించాలి.బస్సు సౌకర్యం లేని గ్రామాలన్నింటికీ ఆర్టీసీ బస్సు నడిపించాలి. బస్సు సౌకర్యాలు లేని గ్రామాల్లోని విద్యార్థులు, ప్రజలు, వృద్ధుల ఇబ్బందులను తీర్చాలి. నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు తప్పవు.

ఆస్తి పన్నులో వడ్డీ రాయితీ ఇవ్వాలి

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మున్సిపల్ ఆస్తి పన్ను లో వడ్డీ మాఫీ ఇవ్వాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మార్చి నెలలో ఆస్తిపన్ను వసూలను వేగవంతం చేస్తుందని ఆ సమయంలో వడ్డీ రాయితీ ఇస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు కల్పిస్తుందని చెప్పారు. ప్రస్తుతం జిహెచ్ఎంసిలో వడ్డీపై 90 శాతం మాఫీ ఇచ్చారన్నారు. అన్ని మున్సిపాలిటీలలో వడ్డీ మాఫీ ఇవ్వడం లేదని చెప్పారు ఆస్తి పన్ను వసూలు కోసం మున్సిపల్ అధికారులు బలవంతం చేస్తున్నారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి పన్ను వడ్డీలో 90 శాతం రాయితీ ఇచ్చినట్లయితే ఎక్కువ మంది ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపునకు ముందుకు వస్తారని తెలిపారు. గతంలో వడ్డీ రాయితీ ఇవ్వడం వలననే పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను వసూలు అయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున దీనిపై చర్చించి రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం)నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి,పరుశు రాములు, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీ నారాయణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కరువైన..ఇండ్ల స్థలాలు

పేదలకు ఇండ్ల స్థలాలు లేక పడ రాని పాట్లు పడుతున్నారు. దీర్ఘకాలికంగా ఇండ్ల స్థలాలు మంజూరు లేక పోవటంతో అవస్థలు తప్ప టం లేదు. దశాబ్దాల కాలంగా చి న్న చిన్న స్థలాల్లోనే కాలం వెళ్ళదీ స్తున్నారు.



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో 50 ఏండ్ల క్రితం ఎస్సీల కోసం 200మందికి ఇండ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ నాటి గ్రామ సర్పంచ్ సీపీఐ(ఎం) నాయకులు వుప్పుల కాంతారెడ్డి పేదల ఇండ్ల స్థలాల కోసం ఎంతగా నో కృషి చేశారు.ఈ విషయమై ప లుమార్లు అప్పటి ఎమ్మెల్యే కీసర జితేందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో ఒక్కొక్కరికి 240 చదరపు గజాల స్థలాన్ని అం దించారు. నాటి నుంచి నేటి వరకు ఇండ్ల స్థలాల కేటాయింపులు లేక పోవటంతో పేదలు కష్టాల పాలౌ తున్నారు.ఐదు దశాబ్దాలుగా ఇం టి స్థలాల ఊసే లేకపోటంతో ఉ మ్మడి కుటుంబాలు ఒకే ఇంటిలో మగ్గు తున్నాయి.తండ్రి కొడుకు లు వున్న ఇంటి లోనే కాలం వెళ్లదీస్తున్నారు. నాటి స్థలాల్లోనే తండ్రితో పాటు ఇద్దరు లేక ముగ్గురు కొడుకులు సర్దుకుంటున్నారు. ఇరుకు ఇండ్లలో ఉండలేక యాతన పడుతున్నారు. ఒకే ఇంటిలో సరై న వసతులు లేక సతమతమౌతు న్నారు.పెద్ద కుటుంబాల్లో నివాసాసానికి అదనపు గదులు లేక తిప్పలు పడుతున్నారు.కొన్ని ఇండ్లలో స్నానపు గదులు.మరుగుదొడ్ల సౌకర్యం లేక అరి గోసలు పడు తున్నారు.ఎళ్ల తరబడి చాలిచాలని ఇండ్లల్లోనే కాలం వెల్లదీయ లేక తంటాలు పడుతున్నామన్నా రు. వర్షా కాలంలో పడే ఇబ్బందు లు అంతా ఇంతా కావని అంటు న్నారు.అనేక మంది అంటు రోగా లు ఆశించి అనారోగ్యాలతో బాధ పడుతున్నారు.

ఇండ్ల స్థలాల ఇబ్బందులను తొల గించేందుకు 2006లో అప్పటి ప్ర భుత్వం గణపవరం రోడ్డు వెంట 14ఎకరాల భూమిని సేకరించింది .అయితే ఆ భూమి పల్లంలో వుందని గ్రామ ప్రజలు అభ్యంతరం తె లిపారు. చుట్టూ పొలాలు సాగు చేస్తుండటం తో భూమి జాలు వారి ఊట వస్తుందని లబ్దిదారులు అ ధికారుల దృష్టికి తెచ్చారు.ఇంటి స్థలాల కోసం ఎంపిక చేసిన భూ మి సరైంది కాదని తమకు మరో చోట స్థలాలు ఇప్పించాలని అధికారులకు మొర పెట్టుకున్నారు. దీంతో ప్రభుత్వం ఆభూమిలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టింది. తమకు మరో చోట ఇండ్ల స్థలాలను చూపించకుండానే ఆ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణాలు చే పట్టడం ఎమిటని ప్రశ్నిస్తున్నారు. ఇండ్లు లేక నిత్యం అనేక రకాల ఇ బ్బందులు పడుతున్న పేదలు ఇండ్ల స్థలాల కోసం ఎంతో ఎదురుచూస్తు న్నారు.ప్రభుత్వం పేదల పడుతు న్న బాధల ను దృష్టిలో వుంచు కొని ఇండ్ల స్థలాల మంజూరు చే యాలని కోరుతున్నారు.

ఇండ్ల స్థలాలు మంజూరు ఇవ్వాలి
ఎల్. శ్రీను ఎమ్మార్పీఎస్



పేదలు ఇంటి స్థలాల కోసం ఇబ్బంది పడుతున్నారు.ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివాసం వుంటున్నాయి. ఎస్సీ కాలనీ వాసులకు ఇంటి స్థ లాలు మంజూరు చేయాలి.

నిత్యం తిప్పలు పడుతున్నాం
మెరిగె తిరపయ్య మునగాల



చాలి చాలని ఇళ్లలో వుంటూ ని త్యం తిప్పలు పడుతున్నాం.గత ఐదు దశాబ్దాల క్రితం మునగాల హరిజనులకు ఇళ్ల స్థలాలు మం జూరైయ్యాయి.తిరిగి ఇంత వర కు పేదలకు ఇండ్ల స్థలాలు అంద లేదు.

పేదలకు స్థలాలు లేవు
కొత్తపల్లి గోపయ్య మునగాల



నేటికీ అనేక మందికి ఇళ్ల స్థలాలు లేక తిప్పలు పడు తున్నారు .ఒకే ఇంటిలో తండ్రి కొడుకులు కాపుర ముంటున్నారు.కొద్దిపాటి ఇళ్లలో వసతులు లేక బాధపడుతున్నారు. ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి సహకరించాలి

- అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పారదర్శక, స్వచ్ఛమైన ఫోటో ఓటరూ జాబితా తయారీలో భాగంగా నిరంతర మార్పులు, చేర్పుల విషయంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి సహకరించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటరూ జాబితా తయారీలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు,చేర్పులు, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్న ఆదేశాల మేరకు కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతితో శనివారం ఆయన తన చాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలని అదనపు కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి 1812 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ చొప్పున రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించినట్లయితే ఓటరూ జాబితా తయారి సందర్భంగా ఎలాంటి తప్పులు లేకుండా, స్వచ్ఛమైన ఓటరూ జాబితాను తయారు చేయవచ్చని ,అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే బూతు స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫారం-6, 7, 8 లన్నింటిని ఈనెల 21 లోపు వ రి ష్క రిం చా ల్సిం ది గా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పెండింగ్లో ఉన్న ఫారాలు,బూతు స్థాయి ఏజెంట్ల నియామకం,తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున అశోక్, బిఆర్ఎస్ తరపున పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, సీపీఐ(ఎం) నుండి నర్సిరెడ్డి, ఎంఐఎం నుండి రజివుద్దీన్, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున హన్సి, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన దంతూరి పరుశు రాం ఇటీవల మరణించగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ (అలేర్)లో రూ.436 తో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీ కింద నామిని అయినా పరుశరామ్ భార్య శ్రీలతకు రూ.2లక్షల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును అలేర్ శాఖ బ్యాంక్ మేనేజర్ సీహెచ్.రామకృష్ణ అందజేశారు.ఈ సందర్భంగా ఆలేర్ శాఖ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ బ్యాంక్లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ఇన్సురెన్స్ చేసుకున్నట్లయితే, ఖాతాదారుడికి ఏమైనా వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఖాతాదారుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఐరెక్స్ ఛానెల్ మేనేజర్ బి.శ్రీనివాస్, మంతపురి టీజీబీ బ్యాంక్ మిత్ర రాజేశ్వరి ఖాతాదారులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-నల్లగొండ

ఎంజేఫ్ లయన్స్ క్లబ్ అఫ్ నల్లగొండ టీమ్ సభ్యులు శనివారర జిల్లాలోని కొరటికల్ ఉన్నత పాఠశాల స్టూడెంట్స్కు స్పోర్ట్స్, స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం డా.అక్కెనపల్లి మీనయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లేశం అధ్యాపకులు సోమా వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ వారి కార్యవర్గం పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-నాగారం

ఇటీవల తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌గా ఈ టూరు గ్రామానికి చెందిన చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్నికైనందుకు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబుగౌడ్ మాట్లాడుతూ నిబద్ధతతో కూడి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అధిష్టానం గౌరవిస్తుందన్నారు.అందుకు నిదర్శనమే ఈ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ ఎన్నిక అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు తనను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.పార్టీ బలోపేతానికి పని చేసిన వారికి పదవులు,అందుకు తగిన గౌరవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడియం పరమేశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్, మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి, పసుపులేటి వెంకటరెడ్డి, మంగదొడ్ల దశరథ, ఆకుల ప్రతాప్, షేక్‌వలీ, జక్కలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి



నవతెలంగాణ- క్లాక్ టవర్

రాజకీయాలలో మహిళలను ముందంజలో ఉంచేందుకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి విధంగా పనిచేస్తున్నామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో ఆమెమాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో జిల్లా మూడో స్థానంలో ఉందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలలో చోటు కల్పించినట్టు తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజిత, కార్యదర్శి శ్రీలత రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జానకి, కందిమల్ల నాగమణి రెడ్డి, ఉపాధ్యక్షురాలు సుజాత, చింతపల్లి సదాలక్ష్మి, కార్యదర్శి జక్కలి లలిత,పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

గొప్ప నాయకున్ని కోల్పోయాం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- నార్కట్ పల్లి

నార్కట్ పల్లి మండలంలో ఒక గొప్ప నాయకున్ని కోల్పోయామని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి యాదగిరి 58వ జయంతిని ఆ పార్టీ ఎల్లారెడ్డిగూడెం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా చేసే క్రమంలో అధికార పార్టీ వాళ్ల ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొని గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీతగా గ్రామాన్ని రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిపారని తెలిపారు. జననేతగా ఎదిగిన యాదగిరి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, కొప్పు శ్రవణ్, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, సహాయ కార్యదర్శులు అంతటి సత్యనారాయణ, మాడగోని సైదులు, తన కుమారులు కల్లూరు సుందర్, కల్లూరి కిరణ్, బొంగు లింగయ్య, బొడ్డుపల్లి భాష,బొడ్డుపల్లి రాజశేఖర్, రేగట్టే రాజశేఖర్ రెడ్డి,కత్తుల రవి,వడ్డేపల్లి యాదయ్య, నంద్యాల మధుసూదన్ రెడ్డి,పట్ల ఎల్లయ్య, దండు శంకర్, రెడ్డి శంకర్, కొరిమి ఎల్లయ్య,దండు లక్ష్మమ్మ, వట్టిమర్తి లక్ష్మమ్మ, గంధం కృష్ణ,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు..

వినూత్నంగా 'పిట్టగూళ్లు' ఆవిష్కరణ



నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణానికి చెందిన ప్రముఖ కథా రచయిత, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కృతులు మేరెడ్డి యాదగిరిరెడ్డి రచించిన పిట్టగూళ్ళు బాలల కథల సంపుటి ఆవిష్కరణ వినూత్నంగా జరిగింది. నకిరేకల్ మండలం తాటికల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే సభాధ్యక్షులుగా, విద్యార్థులే వక్తలుగా సమీక్షకులుగా వ్యవహరిస్తూ విద్యార్థులు ఈ పుస్తకం ఆవిష్కరించడం విశేషం. శనివారం తాటికల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని చనగాని నందిని అధ్యక్షతన జరిగిన బాలసభలో 9వ తరగతి విద్యార్థిని గాదగోని పూజిత పిట్టగూళ్ళు పుస్తకాన్ని ఆవిష్కరించింది. ఏడవ తరగతి విద్యార్థి వుట్టం నీల్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సభలో ఆకిటి ఆశిత, కాడింగు ఇందు, మేడ హిమ వర్షిని, మన్నెంభాను, పొల్లెగొని నాగసాయి, శిరసన వాడ శివకుమార్, మన్నెం జయంత్, ముచ్చపోతుల నరేందర్, భరత్ చంద్ర ఆజాద్ తదితర 13 మంది వక్తలు పుస్తకాన్ని అనేక కోణాల నుంచి సమీక్షిస్తూ మాట్లాడారు. బాలసభ అనంతరం పుస్తక రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి తమ స్పందన తెలియజేస్తూ చిన్న వయసులో పిల్లలు గొప్ప విమర్శ చేశారని కొనియాడారు. ఇటువంటి సభల వల్ల పిల్లలను సృజనాత్మకత ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న మాట్లాడుతూ పిల్లల పుస్తక సభను పిల్లల మధ్య చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి

అదనపు కలెక్టర్ పి. రాంబాబు



నవతెలంగాణ-చివ్వెంల

కృత్రిమ మేధతో విద్య ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని వట్టి ఖమ్మం పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఐ (కృత్రిమ మేధ) ల్యాబ్ ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి ప్రాథమిక పాఠశాలలో వెనకబడిన 3,4,5 తరగతులలోని సి గ్రేడ్ 10 మంది విద్యార్థులకి బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవటం తోపాటు వారిలో విద్య ప్రమాణాలు మెరుగునకు ఎఐ భోదన ఎంతో సహాయకారిగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఎ ఐ ఆధారిత విద్యా అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్య ప్రమాణాలు పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి వారిని సి గ్రేడ్ నుండి ఎ, బి గ్రేడ్ లకి అప్ గ్రేడ్ అయ్యేలా చూడాలని తెలిపారు. తదుపరి వెనుకబడిన విద్యార్థులు కాకుండా మిగిలిన నాల్గవ తరగతి విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లు చదివించగా బాగా చదవటంతో అదనపు కలెక్టర్ రాంబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంఈఓ రమణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, దయమణి, ఉపాధ్యాయులు పూర్ణచంద్ర, శేఖర్, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై పునరాలోచించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై పునరాలోచించాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారు రాజా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ఉపసంహరించుకోవలని కోరారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన ఆ మహానుభావుని పేరు మారుస్తూ అసెంబ్లీలో సవరణ చేసి బిల్లు పెట్టడంపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి బిల్లు ఆమోదం ను ఉపసహరించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి యధావిధంగా తెలుగు యూనివర్సిటీ కి పొట్టి రాములు పేరు ఉండే విధంగానే కృషి చేయాలన్నారు.

చలో తుంగతుర్తి సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-తిరుమలగిరి

మార్చి 16 ఆదివారం రోజున తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్‌లో మధ్యాహ్నం ఎస్ సి వర్గీకరణ బిసి గణన చేసినందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో జరిగే ప్రభుత్వ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వేంకట రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యులు కందూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొంటారు. కావునా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మంచినీటి ప్యాకెట్లు సరఫరా చేసిన జయహో రథసారథి లారీ డ్రైవర్లు

నవతెలంగాణ-చింతలపాలెం

మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో ఐదు రోజులు పాటు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తిరణాల సందర్భంగా మంచినీటి ప్యాకెట్లను లారీ డ్రైవర్లు సరఫరా చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎడ్ల పందాలు, ఆటల పాటల, సాంస్కృతిక, వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు దాహం తీర్చడం కొరకు జయహో రథసారథి లారీ డ్రైవర్ల యూనియన్ వ్యవస్థాప క అధ్యక్షులు వాసు వేలేటి ఆదేశాల మేరకు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ఇన్‌చార్జి పులి ఉపేందర్ సారథ్యంలో, చింతలపాలెం మండల ఇన్‌చార్జి తుపాకుల సాయి ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల ఇన్‌చార్జి వెల్లుట్ల శేషు, దొండపాడు గ్రామ లారీ డ్రైవర్స్ ఉప్పతలమధు(గ్రూప్ అడ్మిన్), రామశెట్టి శ్రీను, షేక్ ఇలియాస్, చింతకాయల కోటి, వీర్ల మంగయ్య, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మారిన డైనింగ్ హాలు

నవతెలంగాణ-పెనపహాడ్

మండల కేంద్రంలోని గాజుల మల్కాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గాజుల మల్కాపురంలో డైనింగ్ హాల్ కొరకు రూ.14 లక్షల పైచిలుకు డైనింగ్ హాలు నిర్మాణం కొరకు సాంక్షన్ అయినది. ఇట్టి డైనింగ్ హాలు నిర్మాణాన్ని మండలంలోని గుత్తేదారులకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వము గుత్తేదారునికి ఇప్పటికీ రూ.3 లక్షల మాత్రమే ఇవ్వడం జరిగింది అట్లాగే 11 లక్షలు పైచిలుకు నిధుల కొరత వల్ల డబ్బులు గుత్తేదారులకు చెల్లించక పాఠశాలలో భోజనాలు చేయుటకు పిల్లలకు అందుబాటులో లేక భోజనాలు చెట్ల కింద కూర్చొని భోజనం చేస్తున్నారు. అట్లాగే పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు వెచ్చించిన నిధులు కూడా అరకొరగా ఇవ్వడం జరిగింది పూర్తి బడ్జెట్ రాక మధ్యలోనే నిర్మాణం పనులు కాంట్రాక్ట్ దారులు ఆపేశారు ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాలల మౌలిక వసతుల సదుపాయాలపై దృష్టి సారించి గుత్తేదారులచే పూర్తి నిర్మాణము చేపించి బడి పిల్లల ప్రయోజనార్థం అందించవలసిందిగా కోరుకుంటున్నారు.

వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు

నవతెలంగాణ-చిట్యాల

మండలం లోని నేరడ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శనివారం కంప్యూటర్ ఆధారితంగా వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతుల ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్, స్థానిక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి రామ్ మోహన్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నాగరాజు, ఉపాధ్యాయులు హేమలత, రంగా రామలింగయ్య, లింగస్వామి, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరంలో అనుసరించవలసిన ప్రణాళికలను సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం కృషి చేయగలరని కోరారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై లేవనెత్తిన అంశములో స్పీకర్‌ను అవమానపరిచారని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంత కుముందు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అసెంబ్లి సమా వేశాలు మొత్తానికి సస్పెండ్ చేయడం హేయమైన చర్యని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో 14 ఏళ్లు కేసీఆర్ వెంట నిలబడి అనేక నిర్బంధాలను కేసులను ఎదుర్కొని ఉద్యమం చేసిన ప్రజా నాయకుడని చెప్పారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తే సస్పెండ్ చేయడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో మంత్రిగా రెండు పర్యాయాలు ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేశాడని తెలిపారు. ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వడంలేదని రైతులు పంట పొలాలు ఎండుతున్నాయని రైతులను ఆదుకోవాలని అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తే సస్పెన్షన్ చేయడం ఏమిటని ఇదెక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పరిష్కరించని పక్షంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. తక్షణమే జగదీష్‌రెడ్డి సస్పెన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై, వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ అన్నపూర్ణ, మాజీ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, టి బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి గండూరి ప్రకాష్,మొరిశెట్టి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నాయకులు ఆకుల లవ కుశ, సుంకరి రమేష్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్ : గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి అరిగోసలు పడుతున్న తెలంగాణ రైతాంగం పక్షాన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని అక్రమంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందున నిరసనగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాలలో నాయకులు మాట్లాడుతూ సత్వరమే కాలేశ్వర జలాలను ఈ ప్రాంతానికి విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని అలాగే రైతు భరోసా రైతు రుణమాఫీ, వడ్ల బోనస్‌ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో, చేసి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూడి నరసింహారావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, బత్తుల ప్రసాద్, ముద్దం కృష్ణా రెడ్డి, బెల్లంకొండ యాదగిరి,బ్రహ్మం గౌడ్ కోడి రవి,మాజీ సర్పంచ్ రజిత సుధాకర్ మాజీ ఎంపీటీసీ దామీడి మంజుల, షేక్ బషీరుద్దీన్, కానాల మల్లారెడ్డి, మడ్డి రమేష్,గుండు లింగయ్య,సుదగాని పాపయ్య, జలగం గోపాల్ పాల్గొన్నారు.

మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి: యూటీఎఫ్

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తున్న మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని శనివారం టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.గత బుధవారం రోజున చింతపల్లి వీటి నగర్ ఉన్నత పాఠశాలలో ఓ ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన కార్యదర్శి ప్రమాణ స్వీకారానికి వెళ్లడమే కాకుండా ఎంఈఓనే అతని చేత ప్రమాణ స్వీకారం చేయించారని ఆరోపిస్తున్నారు. సంఘాల ఆహ్వాన మేరకు సమావేశాలలో పాల్గొని ప్రసంగించాలే తప్ప,తానే స్వయంగా ప్రమాణస్వీకారం చేయించడం ఏంటని ప్రశ్నించుకుంటున్నారు. ఒక సంఘానికి వత్తాసు పలుకు తున్నట్టుగా ఎంఈఓ ఏకపక్ష ధోరణి అవలంబిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇటువంటి చర్యల వలన మిగతా ఉపాధ్యాయ సంఘాలకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా ఒక మండల విద్యాధికారిగా ఉండి పాఠశాలలో 10వ తరగతి స్పెషల్ క్లాసులు జరుగుతున్న సందర్భంలో ఒక సంఘ ప్రధాన కార్యదర్శి చే ప్రమాణస్వీకారం చేయించడం తీవ్ర అక్షేపణీయమైన చర్య అని, ఎంఈఓపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జ్ కాశిరెడ్డి కృష్ణారెడ్డి, చింతపల్లి మండల శాఖ ఇన్చార్జి కోట్ల యాదగిరి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం ఆనంద్ బాబు, మర్రిగూడ మండల అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణయ్య తదితరులు కోరారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

నవతెలంగాణ- కేతపల్లి

సమాజంలో ఆర్థికంగా ఉన్నవారు స్వచ్ఛంద సంస్థల వారు పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, అభివృద్ధికి సహకరించేందుకు ఆర్థికంగా ఆదుకోవాలని కేతపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం డి ఎస్ ఆర్ (సత్యం) ఫౌండేషన్ చైర్మన్ దోనాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేతేపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు ఎల్లపుడు ఇలాగే సహాయం అందించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హనుక్,దుబ్బ మధు.చెరుకు రోశయ్య, దుర్గం సైదులు, వెంకన్న, కరుణాకర్ ఆనంద్, రాచకొండశివ, జిల్లా సంతోష్. పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలానికి చెందిన ఓర్సు కోటేష్ మల్లిక దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని జప్తి వీరప్పగూడెం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు మాంసాహార భోజనాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జల్ రామ్, చంద్రకళ, రవి, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రూప్1,2లలో సంకీర్తన ప్రతిభ



నవతెలంగాణ-నల్లగొండ

నల్గొండ మండలం దోనకల్లు గ్రామం వాసి గడ్డం సంకీర్తన ఇటివల విడులైన గ్రూప్ -1లో 444 ర్యాకు, గ్రూప్-2 356 మార్కులు ఫలి తాలలో మంచి ఫలితాలు సాధించినది. అలాగే నిన్న వచ్చిన గ్రూప్ -3 396 ర్యాంకు సాధించి మంచి ర్యాంకు సాధించి ఎలాంటి కోచింగ్ లేకుండా కష్టపడి శ్రద్ధాథో ఆన్‌లైన్ తరగతులు విని ఫలితాలలో మంచి ర్యాంకు సాధించిన సందర్భంగా తల్లిదండ్రులు, కుటుంబ సబ్యులు, గ్రామ ప్రజలందరు ఆనందగా హర్షం వ్యక్తం చేసారు. గ్రూప్ -4 లలో పరీక్షలన్నిట్లోని మంచి ర్యాంకు సాధించి ప్రస్తుతం నల్గొండలోని ఆర్‌డీఓ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్నది.

విద్యలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

నవతెలంగాణ-దామరచర్ల

క్రమశిక్షణతో లక్ష్యాలను ఏర్పరచుకొని విద్యలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దిరావత్ బుజ్జి లింగా నాయక్ లు పేర్కొన్నారు. దామరచర్ల మండలం లోని జెడ్పి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శనివారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యను అభ్యసించారని క్రమశిక్షణ, నైతికత, పెద్దలను గౌరవించే తత్వం అలవర్చుకొని పట్టుదలతో బాగా చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధీరావత్ శారద పాచు నాయక్, ఉపాధ్యాయులు గొబ్బూరి శ్రీనివాసరావు, గురువారెడ్డి, కవిత, శ్రీనివాస్ నాయక్, పాషా, నాగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం జంకు తండా శివారులోని ఇండస్ట్రియల్ స్టేట్ ఏరియా ఖాళీ ప్రదేశంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో శనివారం పోలీసులు వెళ్లి ఐదుగురిని అదుపులోకి తీసుకుని నగదు 4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వచ్చిన సమాచారంపై వెళ్లి చూడగా అక్కడ ఐదుగురు వ్యక్తులు డబ్బులు పెట్టుకుని అందర్ బాహర్ పేకాట ఆడుతుండగా పట్టుకుని వారు ఆటలో పెట్టుకున్న నగదు 3,500 రూపాయలు, నాలుగు సెల్ ఫోన్లు, 52 ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

ఫీజు కట్టిన వెంటనే ధృవీకరుణ పత్రం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో లే ఔట్ క్రమబద్ధికరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద వెంటనే ధ్రువీకారణ పత్రాలు అందిస్తున్నామని స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ తెలిపారు. శనివారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుడు 25శాతం రాయితీ పొందుతూ క్రమబద్ధికరించిన అనంతరం ధ్రువీకరణ పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 31లోగా ఎల్ఆర్ఎస్ రాయితీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఏఐ కంప్యూర్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓ

దామరచర్ల :అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులకు ఆసక్తి రేకెత్తించుటకు కృత్రిమ మేధా ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి యం బాలాజీ నాయక్ తెలిపారు.దామరచర్ల మండలం లోని కల్లేపల్లి ప్రభుత్వ పాఠశాల నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధా) కంప్యూటర్ ల్యాబ్ ను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక ఉపకరణాల ద్వారా ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను అభ్యాసనం వైపు ఆసక్తి పెంచుటకు ల్యాబ్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు మూడు మాలి, ధిరావత్ బుజ్జి లింగా నాయక్, మాజీ ఎంపీటీసీ ధీరావత్ శారదా పాచు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, నారాయణ, భారతి, కీర్తన తదితరులు పాల్గొన్నారు

పది పరీక్షలకు ఏర్పాటు పూర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మరో నాలుగు రోజుల్లో తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా 2024-2025 విద్యా సంవత్సరంలో భాగంగా జరిగే పదవ తరగతి పరీక్షలకు గాను అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ నవ తెలంగాణతో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొత్తంలో 23 పాఠశాలలకు గాను 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు -1. జెడ్పీహెచ్ఎస్ ఏపీ లింగోటం 2. జెడ్పీహెచ్ఎస్ అక్కనపల్లి 3. జెడ్పీహెచ్ఎస్ అమ్మనబోలు 4. పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ బ్రాహ్మణ వెల్లంల 5. జడ్.పి.హెచ్.ఎస్ మాండ్ర 6. జడ్పీహెచ్ఎస్ నక్కలపల్లి 7. జడ్.పి.హెచ్.ఎస్ నార్కట్ పల్లి 8. జడ్పీహెచ్ఎస్ నెమ్మాని 9. జడ్పీహెచ్ఎస్ ఎస్ పి డి ఆర్ యం షా పల్లి 10. జెడ్పీహెచ్ఎస్ తొండల వాయి11. జెడ్పీహెచ్ఎస్ ఎల్లారెడ్డి గూడ12 జెడ్పీహెచ్ఎస్ నేరడ13. జెడ్పీహెచ్ఎస్ ఎలికట్టే మూడు గురుకుల పాఠశాలలు 1. బీసీ గురుకులం నార్కట్ పల్లి బాలుర 2. ఎస్సీ గురుకులం బాలుర చెరువు గట్టు3. ఎస్సీ గురుకులం బాలికల చిన్న నారాయణపురం అదేవిధంగా ఏడు ప్రైవేట్ పాఠశాలలు 1. కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం నార్కట్ పల్లి 2. లిటిల్ ఏంజిల్స్ హై స్కూల్ నార్కట్ పల్లి 3. మహాత్మా హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం నార్కట్ పల్లి 4. ఎస్ పి ఆర్ హై స్కూల్ నార్కట్ పల్లి 5. శ్రీ చైతన హై స్కూల్ నార్కట్ పల్లి 6. శ్రీ చైతన్య హై స్కూల్ రెడ్డి కాలనీ నార్కట్ పల్లి 7. శ్రీకృష్ణవేణి హై స్కూల్ ఎల్లారెడ్డి గూడ మొత్తం 23 పాఠశాలలకు కలిపి బాలురు-390 మంది 210 మంది బాలికలతో 609 మంది ఐదు పరీక్ష కేంద్రాలలో 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి 2. జిల్లా పరిషత్ పాఠశాల అమ్మనబోలు 3. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి. వెల్లంల 4. శ్రీ చేతన హై స్కూల్ నార్కట్ పల్లి 5. ఎస్ పి ఆర్ హై స్కూల్ నార్కట్ పల్లి లలో పరీక్షలు రాయనున్నారు దీనికిగాను 5 గురు చీఫ్ సూపరింటెండెంట్ 5 గురు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఇద్దరు (2). కస్టోడియన్లు 40 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ నరసింహ తెలిపారు.

రెండవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్స్ తో పటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మాచర్ల సుదర్శన్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షుడు చిట్టిపాక అంజయ్య , విద్యార్థి నాయకులు జిల్లా సందీప్, హరికృష్ణ, జిల్లా సైదులు, జిల్లా రమేష్, చంద్రవర్ధన్, జిల్లా ప్రవీణ్, గాదె సాయి, పల్లె రంజిత్, మాగి సైదులు పాల్గొన్నారు.

చందుపట్ల విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ గుండా నరేందర్, కపుల్స్ క్లబ్ అధ్యక్షులు తెలుకుంట్ల రాజు, ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీగ, సెక్రటరీ శ్రీకాకోళ్ళ వెంకన్న, ట్రెజరర్ బ్రహ్మదేవర వేణు, ప్రధానోపాధ్యాయులు చాలా నరసింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి కోదాడలో పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలను పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య కోరారు.శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డితో కలిసి వారు మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో పెన్షనర్లకు క్రీడా,సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నేడు ప్రారంభోత్సవానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ఆలిండియా పెన్షనర్స్ సమైక్య జనరల్ సెక్రెటరీ సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 500 మంది పెన్షనర్లు క్రీడాపోటీల్లో పాల్గొంటారని జిల్లాలోని పెన్షనర్లు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లురాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు,కార్యదర్శి రఘువర ప్రసాద్, ప్రచారకార్యదర్శి వీరబాబు, ఖలీల్ అహ్మద్, జార్జి,చంద్రశేఖర్, సోమయ్య, వరప్రసాద్, పూర్ణచంద్రారెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ,బీసీ కులగణనను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు తోట జయమ్మ పిలుపునిచ్చారు.శనివారం నాగారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఎన్నో దశాబ్దాల కాలం నుండి ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు రేవంత్‌రెడ్డి సర్కార్ అమలు చేసిన నేపథ్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కృతజ్ఞతతో సభను నిర్వహిస్తున్నందున ఈ సభకు మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారన్నారు. సభకు మహిళలు, కార్యకర్తలు, యువత వేలాదిగా తరలొచ్చి విజయవంతం చేయాలని సూచించారు.

భగత్ సింగ్ స్మారక ఉత్సవాలను జయప్రదం చేయండి

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఈనెల 16 నుంచి 23 వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే భగత్ సింగ్ స్మారక ఉత్సవాలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ కోరారు. శనివారం దొడ్డి కోమరయ్య భవనంలో విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు భగత్ సింగ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వాళ్లను ఢిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి పాలక ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల నుంచి పూర్తిగా తోలగించేందుకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ముఖ్యంగా గంజయ్,డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తితో భగత్ సింగ్ చేసిన త్యాగంతో విద్యార్థుల యువకులు ముందుకు పోవాలని కోరారు. .ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల నరేష్, పట్టణ అధ్యక్షులు పాలది కార్తిక్ , ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, నాయకులు పెద్ది రాము, రఘువరన్, కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరుఎంను కరువు మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రైతులు ఆరుకాలం శ్రమించి, అప్పులు తెచ్చి సాగు చేసిన వరి పంటలు భూగర్భ జలాలు అడుగంటడంతో మండల వ్యాప్తంగా అనేక ఎకరాలు వరి పంటలు ఎండిపోయి, లక్షల రూపాయలలో రైతులు నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులతో మండల వ్యాప్తంగా ఎండిపోయిన పంటలను సర్వే చేయించి ఆత్మకూరు ఎం మండలాన్ని కరువు మండలముగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేసిన వరి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ మానసిక ఆవేదనతో, దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించి ఎండిపోయిన వరి పంటల వివరాలను తక్షణమే ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్య క్రమ లో రైతు సంఘం మండల అధ్యక్షుడు తమ్మల సత్యనారాయణరెడ్డి, నాయకులు బడికె ఐలయ్య, నెమ్మాని నరసయ్య, సామ వెంకటరెడ్డి, వేపూరి బుగ్గ రాములు, ఏ జయమ్మ, ఎం పద్మ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రామన్నపేట

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం జూనియర్ అసిస్టెంట్ ప్రవీన్‌కుమార్‌కు అంగన్వాడీ టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ మొబైల్ సెంటర్స్, నూతన జాతీయ విద్యా విధానంను తక్షణమే ఉప సంహరించు కోరాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌కు గత, ప్రస్తుత ప్రభుత్వ హామీలు అమలు చేయాలని, అంగన్వాడీటీచర్స్, హెల్పర్స్‌ను పర్మినెంట్ చేయాలన్నారు. పెండింగ్ సమస్యలను ఈనెల 17,18వ తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించే 48గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు నకిరేకంటి రాము, అంగన్వాడీటీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, సువర్ణ, వి.రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కెహెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆరెఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్‌రెడ్డి సహకారంతో శనివారం విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్,మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, బీఆర్ఎస్వీ పట్టణఅధ్యక్షులుగడ్డంసతీష్‌గౌడ్, నాయకులు యాస మహేందర్‌రెడ్డి, పంజాలరాజు, గట్టువిశాల్, యూనూస్, ఎలిమినేటి మచ్చగిరి, జెట్ట మహేష్, కొమ్రరాజుల ఉదయ్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వాదం

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మెండే సాంబయ్య కుమారుడు రాజేష్ యాదవ్ స్వప్న వివాహ మహోత్సవానికి శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జాటావత్ రవినాయక్ పెద్దవూర రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రామావత్ శ్రీకర్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్,మెండే ముత్యాల యాదవ్, ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

కాన్షీరాం గొప్ప సామాజిక నాయకుడు

నవతెలంగాణ-భువనగిరి

కాన్షిరాం బహుజన సమాజానికి సామాజిక రాజకీయ హక్కులను ఇచ్చిన గొప్ప నాయకుడని పౌలు సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ తెలిపారు శనివారం కాన్షీరాం 91 జయంతి పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిషన్‌ను తీసుకొచ్చిన ఘనత కాన్షీరామ్‌దేనన్నారు.కుల వ్యవస్థ గూండాయిజం ఎక్కువగా ఉన్న అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌కు మూడు సార్లు బెహన్‌జికుమారి మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన నవయుగ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గంధమాల లింగస్వామి, మాజీ జిల్లా అధ్యక్షులు వేముల బాలస్వామి , సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి కోరబోయిన పాండు గారు, భువనగిరి అసెంబ్లీ ఇన్‌చార్జి గుండు కృష్ణగౌడ్ గారు, బీబీనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి నర్సింగ్ రావు, పట్టణ అధ్యక్షులు బర్రె నగేష్, మండల నాయకులు గడ్డం స్వామి, కోలనాని, ఇటికల మహేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్ న్యూస్

నవతెలంగాణ-పెనపహాడ్

మధ్యాహ్న భోజనం గుడ్డు ధర ఇక రూ.6 రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న కోడిగుడ్డు ధరకు విద్యాశాఖ ఇక నుంచి రూ.6 చెల్లించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 1-10 తరగతుల పిల్లలకు మధ్యాహ్న భోజనంలో భాగంగా ప్రభుత్వం వారంలో సోమ, బుధ, శుక్రవారాలు కోడిగుడ్డు అందిస్తోంది. వంట వండే కార్మికులే గుడ్లను సొంతంగా కొని విద్యార్థులకు అందిస్తున్నారు. ఒక్కో కోడిగుడ్డుకు రూ.5ను ప్రభుత్వం వారికి చెల్లిస్తోంది. ఆ ధర 2017లో నిర్ణయించగా..ఇప్పటి వరకు పెంచలేదు. తమకు గిట్టుబాటు కావడం లేదని కార్మికులు కొన్నేళ్లుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. దీంతో వారంలో మూడు రోజులకు బదులు రెండు రోజులే గుడ్డును అందిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రభుత్వం గుడ్డు ధరను పెంచుతూ ఈ నెల 6న జీఓ 54 జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి.. కొత్త ధరను అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26,519 పాఠశాలల్లో 20.36 లక్షల మందికి మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ఇప్పటివరకు కోడిగుడ్ల కోసం ఏడాదికి రూ.103 కోట్లు ఖర్చు చేస్తుండగా..ధర పెంపుతో మరో రూ.20.70 కోట్ల వరకు భారం పడుతుందని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ కొత్త ధరలు ఈ నెల 6 నుంచి అమల్లోకి వస్తాయని విద్యాశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

ఘనంగా పుష్పక విమాన రథోత్సవం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని తుమ్మలపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున పుష్పక విమాన రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవ తాడు ను ముందుకు లాగారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు కురుపాటి వెంకటమ్మ, బోయపల్లి రాములు గౌడ్, జిల్లా నరసింహ, కారువంగ నరసింహ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో వైభవంగా వార్షిక మహోత్సవం

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం రోజున ఆలయంలో జరిగిన 22వ వార్షికోత్సవ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కు అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచారణల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవరణలో దుర్గా హోమంను వైభవంగా తేరటుపల్లి హనుమంతు సుభద్ర, దంపతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు వాసుదేవ శర్మ, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.